
# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 22, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు


## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు ఖాయం



16లో.. కేంద్ర హోంశాఖా సహాయ మంత్రి బండి సంజయ్

## ప్రజాపాలనలో.. కంటతడిపెడుతున్న రైతులు.. ప్రభుత్వానికి పట్టదా..? ప్రశ్నిస్తే.. పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్తారా..?



## బాంచెన్.. కాల్మొక్తా... న్యాయం చేయండి..

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

చరిత్రలో నాటి నుండి నేటి వరకు ఎద్దు ఏడ్చిన వ్యవసాయం.. రైతు ఏడ్చిన రాజ్యం ఎక్కడా సుభిక్షంగా ఉన్నట్లు చరిత్రలో దాఖలాలు లేవు. అలాంటిది తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావించిన తర్వాత మన రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి పథకాలు కొనసాగుతున్నాయి. అందులో రోడ్లు, రహదారులు ఆధునికరిస్తున్నారు. అంతమాత్రాన రైతులను మెప్పించి, ఒప్పించి రైతుల పంట భూములను రహదారుల నిర్మాణం కోసం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం రైతుల నుండి నిబంధనల మేరకు భూమి తగ్గ నష్టపరిహారం కటించి తీసుకోవడం ప్రభుత్వాల నిబంధన. అలాంటిది ఒకే భూమి.. ఒకే సర్వే నెంబర్, ఒకే ప్రాంతంలో ఒక రైతు గుంటకు 56,000 రూపాయల చొప్పున ఏ దిక్కులేని మరో నిరుపేద రైతుకు గుంటకు 36,000 రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించడం ఏ చట్టంలోనైన ఉందా..? ఇంత అన్యాయం ప్రభుత్వానికి పట్టదా...? అధికార యంత్రాంగానికి గిట్టదా..? అంటూ రైతులు, రైతు సంఘాలు గగ్గోలు పెడుతున్నాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే... కరీంనగర్ జిల్లా శంకరపట్నం (కేశవపట్నం) మండలంతాడికల్ గ్రామపంచాయితీ శివారులో సర్వే నెంబర్ 166లో వెంగల శ్రీనివాస్ అనే రైతుకు చెందిన 23గుంటల వ్యవసాయ భూమిని రహదారి నిర్మాణం కోసం ప్రభుత్వానికి ఇచ్చాడు.

2లో..

## వికసిత్ భారత్ కి అనుగుణంగా బడ్జెట్ లో కేటాయింపులు



- పెట్టుబడుల సాధనే లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పన
- 12 లక్షల వరకు పన్ను మినహాయింపు
- ఏపి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

2లో..

### పది, ఇంటర్ పరీక్షల నిర్వహణకు
## పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి



జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ 16లో..

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: జిల్లాలో ఇంటర్మీడియట్ మరియు పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు.

### పది విద్యార్థులను చితకబాదిన
## ఇంటర్మీడియట్ విద్యార్థులు..




2లో..

- రుక్మాపూర్ సైనిక్ స్కూల్లో ఘటన
- గాడి తప్పుతున్న విద్యార్థులు
- పట్టించుకోని డైరెక్టర్, ప్రిన్సిపాల్
- గత సంఘటనల దృష్ట్యా తల్లిదండ్రుల ఆందోళన
- విద్యార్థులను గోప్యంగా ఆసుపత్రికి తరలించిన సైనిక్ సిబ్బంది
- కఠిన చర్యలు తీసుకోవాలంటున్న తల్లిదండ్రులు



చొప్పదండి ప్రభాతవార్త, కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల సైనిక్ పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులు పదో తరగతి చదువుతున్న విద్యార్థులను చితకబాదిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ డైరెక్టర్ గోప్యంగా ఉంచి విద్యార్థులకు వైద్య సేవలు అందించినట్లు సమాచారం వివరాల్లోకి వెళితే ఈనెల 20న సాయంత్రం ఇంటర్మీడియట్ విద్యార్థులు 10 మంది కలిసి పదో తరగతి చదువుతున్న 8 మంది విద్యార్థులపై భౌతికంగా దాడి చేశారు. ఈ దాడిలో కొందరికి గాయాలు కాగా రాత్రి కరీంనగర్ ఆసుపత్రికి తరలించినట్లు విశ్వాసనీయ సమాచారం ప్రిన్సిపల్ సైనిక్ స్కూల్ డైరెక్టర్ నిర్లక్ష్యం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విషయం తెలిసిన తల్లిదండ్రులు శుక్రవారం మధ్యాహ్నం సైనిక్ పాఠశాలకు చేరుకొని ఆందోళన నిర్వహించారు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని ఆందోళన నిర్వహించారు.

# బాంచెన్.. కాల్మొక్తా... న్యాయం చేయండి..

మొదటి పేజి తరువాయి..

అందుకు గాను రైతు ఖాతాలో గుంటకు 36,000 రూపాయల చొప్పున రైతు ఖాతాలో వేసారు. ఇదే సర్వే నెంబర్‌లోని మరో రైతుకు గుంటకు 56,000 రూపాయల చొప్పున ప్రభుత్వం చెల్లించడంతో, గత సంవత్సర కాలంగా తాడికల్ శివారులోని ఇప్పలపల్లి గ్రామ రైతు వెంగల శ్రీనివాస్ తనకు అన్యాయం జరిగిందంటూ సంవత్సర కాలంగా అధికారుల చుట్టూ, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగి దండాలు పెడుతున్న ఎవరు పట్టించుకోకపోవడంతో, అప్పటికే 1-2 సార్లు ఎన్‌హెచ్ 563 నిర్మాణ పనులు జరుగుతున్న రోడ్డు పనులను తన భూముల వద్ద శ్రీనివాస్ అడ్డుకున్నాడు. అధికారులు నీకు న్యాయం చేస్తామంటూ శ్రీనివాస్‌కు అభయం ఇచ్చి, సంవత్సర కాలం గడిచిన ఇంత వరకు న్యాయం జరగకపోగా, అయిన తోటి మరో ఆరుగురు రైతులకు ఇదే సర్వే నెంబర్‌లో గుంటకు 56,000 రూపాయల చొప్పున వారి ఖాతాలో జమ అయినట్లు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేసారు. గురువారం నిర్మాణం జరుగుతున్న రోడ్డు పనులను తన భూమి వద్ద రైతు శ్రీనివాస్, ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళనకు దిగాడు. సంఘటన విషయం తెలుసుకున్న తహసిల్దార్ భాస్కర్ స్థానిక పోలీసుల సహకారంతో సంఘటన స్థలానికి చేరుకుని, రైతును ఆందోళన విరమింపజేయడానికి ప్రయత్నించగా, రైతు శ్రీనివాస్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులు తహసిల్దార్ కాళ్ళ మీద పడి, బాంచెన్ కాళ్ల మొక్కుతా.. నాకు అన్యాయం జరిగింది. నాకు ఉన్న పంట భూమి 23 గుంటలు మీకే ఇవ్వడం జరిగింది. నా తోటి రైతులకు ఏ విధంగానైతే నష్టపరిహారం చెలి ంచారో.. నాకు అదే పద్దతిలో చెల్లించాలని రైతు శ్రీనివాస్ కాళ్ళ, వేళ్ళ పడిన కనికరించని రెవెన్యూ అధికారులు పోలీసుల సహకారంతో రైతు శ్రీనివాస్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లడం, కరీంనగర్ జిల్లాలో చర్చనీయంశంగా మారింది. ఈ సంఘటన జరిగిన తీరు తెన్నులు సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొడుతుండడంతో, రైతు సంఘాలు, రైతులు ప్రజాప్రతినిధుల పట్టింపులేని తనాన్ని, రెవెన్యూ అధికారుల అలసత్వాన్ని ప్రజా సంఘాలు తప్పు పడుతున్నాయి. రైతు న్యాయం చేయమని కాళ్లు మొక్కుతే.. పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లడమేమిటని రైతు సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. అధికార రెవెన్యూ యంత్రాంగం అమసర్థ విధానం ఈ సంఘటనలో పూర్తిగా బయటపడింది. ఒకే సర్వే నెంబర్ గల, ఒకే భూమిలో ఆరుగురు రైతులకు గుంటకు 56,000 చొప్పున బ్యాంకు ఖాతాలో జమచేయగా, అదే సర్వే నెంబర్‌లో భూమి ఉన్న శ్రీనివాస్ అనే మరో రైతుకు గుంటకు 36,000 రూపాయల చొప్పున ఎలా చెల్లిస్తారని రైతు సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. శంకరపట్నం మండలంలో వెంగల శ్రీనివాస్ అనే రైతు అధికార కాంగ్రెస్ పార్టీకి వీరాభిమాని అని, ఆ ఊరి గ్రామస్తులు చెబుతున్నారు. అధికార పార్టీ మద్దతుదారునికే ఇలా జరుగుతే.. మిగతా వారి పరిస్థితి ఎంటి అని తోటి రైతులు ప్రశ్నిస్తున్నారు. జరిగిన సంఘటనపై మానకొండూర్ శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారయణ రెవెన్యూ అధికారుల ద్వారా సంఘటన విషయాన్ని తెలుసుకుని, రైతుకు న్యాయం జరిగే విధంగా కల్కెర్‌తో మాట్లాడినట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయ సమాచారం. వరంగల్, కరీంనగర్ మధ్యన జరుగుతున్న ఎన్‌హెచ్ 563 రోడ్డు నిర్మాణ పనులలో 80కిలోమీటర్ల మేర చాలా మంది రైతులకు అన్యాయం జరిగినట్లు ఆయా ప్రాంతాల రైతులు గగ్గోలు పెడుతున్నారు. తన పంట భూమిని దేశం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం, రహదారి నిర్మాణం కోసం రైతులు ఇస్తే.. నష్టపరిహారం తోటి రైతులకు అందిన మాదిరిగానే, తనకు ఇవ్వాలని రెవెన్యూ అధికారి కాళ్లు మొక్కిన పాపానికి రైతును పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లడం ఇది ప్రజాస్వామ్యం అవుతుందా..? ఇది ప్రజాపాలన అవుతుందా..? ఇది రైతుల సంక్షేమం కోరే చర్యలేనా..? రెవెన్యూ అధికారులు చేసిన తప్పిదాలకు రైతులు బలికావల్సిందేనా..? జిల్లా కలెక్టర్ తాడికల్ సంఘటనపై సమగ్ర న్యాయం విచారణ జరిపించి, నష్టపోయిన రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# పది విద్యార్థులను చితకబాదిన ఇంటర్మీడియట్ విద్యార్థులు..

మొదటి పేజీ తరువాయి..

సంఘటన స్థలానికి ఎస్సై గొల్లపల్లి అనూష చేరుకొని విద్యార్థుల తల్లిదండ్రులతో విద్యార్థులతో మాట్లాడారు గతంలో కూడా పదో తరగతి చదువుతున్న విద్యార్థులు 8వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులను దాడి చేసిన సంఘటన కూడా చోటుచేసుకుంది మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయి ఇదిలా ఉండగా విద్యార్థులు కొందరు మత్తుపదార్థాలకు బానిస అవుతున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి సైనిక్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి మద్యం సేవిస్తున్నారని సంఘటనలు కూడా జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి ప్రిన్సిపల్ డైరెక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థులను పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు పిల్లలను విద్యాబుద్ధులు నేర్పుకోవడానికి పంపిస్తే క్రమశిక్షణ లేకుండా చేస్తున్నారని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి ప్రిన్సిపాల్ ను డైరెక్టర్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు

# జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పదవీ విరమణ

*చిగురుమామిడి, ప్రభాత వార్త*

చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జి జగన్ మోహన్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమం శుక్రవారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదివి వచ్చే నెలలో జరిగే ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం కళాశాల అధ్యాపక బృందం జగన్మోహన్ రెడ్డిని శాల్వా, మెమెంటో, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఇల్లందుల సంపత్ కుమార్, గోపు గోవర్ధన్ రెడ్డి, నీల రవికుమార్, జాన బోయిన మహేందర్, లైబ్రరీయన్ చంద్రశేఖర్, అనిత, మమత, స్వరూప రాణి, కవిత విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ కి అనుగుణంగా బడ్జెట్ లో కేటాయింపులు

**కరీంనగర్,ప్రభాతవార్త:**

2047 నాటికి వికసిత్ భారత్ (అభివృద్ధి చెందిన భారతదేశం) లక్ష్యానికి అనుగుణంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని,దేశ స్థితిగతిని మార్చే విధంగా అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని, త్వరిత, సమ్మిళిత, అభివృద్ధి, పెట్టుబడుల సాధన లక్ష్యంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అద్భుతమైన బడ్జెట్ రూపొందించారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు,ఎంపి దగ్గుపాటి పురందరేశ్వరి అన్నారు. 2025 2026 కేంద్ర బడ్జెట్ పై శుక్రవారం కరీంనగర్ లోని వైశ్య భవన్లో మేధావుల సదస్సుకు పురందరేశ్వరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అంతకుముందు కరీంనగర్ లోని శ్వేత హోటల్ లో బడ్జెట్ కేటాయింపుల అంశంపై మీడియాతో ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులపై తగిన అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రధానంగా బడ్జెట్లో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా కేటాయింపులు ఉన్నాయన్నారు. రక్షణ , విద్య, వైద్యం, వ్యవసాయం, స్కిల్ డెవలప్మెంట్ ల కు ఎంతో ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. రక్షణ రంగానికి 6 లక్షల 80 వేల కోట్లు, హోం మంత్రిత్వ శాఖకు రెండు లక్షల 33 వేల కోట్లు, వ్యవసాయ రంగానికి రెండు లక్షల 75 వేల కోట్లు , వైద్యానికి 96 వేల కోట్లు, విద్యకు 50 వేల కోట్లు ఇలా ప్రతి ఒక్క ప్రధాన రంగానికి అద్భుతమైన కేటాయింపులు ఈ బడ్జెట్ లో జరిగాయన్నారు. ముఖ్యంగా 12 లక్షల వరకు ఇన్ కమ్ టాక్స్ లేదనే ప్రకటన కోట్లాదిమందికి సంతోషాన్ని ఇచ్చిందన్నారు. గరీబి హటావో నినాదంతో దేశాన్ని దశాబ్దాలు ఏలిన కాంగ్రెస్ పేదరికాన్ని నిర్మూలించలేకపోయిందన్నారు. గత పదేళ్ల మోడీ ప్రభుత్వ పాలనలో సాధించిన అభివృద్ధి, సంస్కరణలతో దాదాపు 25 కోట్ల మంది పేదరికం నుండి బయటపడ్డారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అభివృద్ధి మందగించిన భారత్ మెరుగైన పనితీరు సాధించిందన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్ద పీట , అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఉచిత రేషన్ బియ్యం, గ్రామీణ ఉపాధి హామీ పనులునిధులతో డంపు యార్డ్ నిర్మాణాలు, సిసి రోడ్లు, డ్రైనేజీలు , స్వచ్ఛభారత్ ద్వారా గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం , పల్లె ప్రకృతి వనాలు , ప్రతి గ్రామంలో వీధి దీపాలు, పంట నష్ట పరిహారం కింద పసల్ బీమా యోజన, మహిళలకు ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ యోజన పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు , ప్రధానమంత్రి మాతృ వందన యువజన ద్వారా గర్భిణీ స్త్రీలకు సహాయం, దేశంలోని ప్రతి ఒక్కరికి బ్యాంక్ అకౌంట్ ను కల్పించాలనేఉద్దేశంతో జన్ ధన్ యోజన ( జీరో అకౌంట్స్) తీసుకువచ్చిందన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన స్కీంలను అమలు చేస్తూ, నేరుగా ప్రతి సంక్షేమ ఫల మొత్తాన్ని బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందన్నారు. అలాగే ఆడపిల్లల భవిష్యత్తు కోసం సుకన్య సమృద్ధి యోజన, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన, పీఎం కిసాన్ మన్ ధన్ యోజన బ్యాంకు ద్వారా 60 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కూలీలకు పింఛన్ పొందే పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, సంసద్ ఆదర్శ గ్రామ యోజన , రాష్ట్రీయ గ్రామీణ అజీవక మిషిన్, ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన ద్వారా నిరుద్యోగులకు



స్కిల్స్ కొరకు దేశవ్యాప్తంగా ఉచిత ట్రైనింగ్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ప్రతి ఒక్కరి ఇంటి కల నెరవేర్చడం, ప్రధానమంత్రి ముద్ర యోజన ( చిన్న వ్యాపారుల రుణం కోసం), అటల్ పెన్షన్ యోజన , ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంతో 18 కులాలు 14 చేతివృత్తుల వారికి లబ్ది చేకూర్చే ప్రోగ్రాం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. అలాగే స్టార్టప్, (మేకింగ్ ఇండియా ప్రోగ్రాం ) ద్వారా అంకుర పరిశ్రమలు, సర్వీస్ రంగాలకు తగిన ప్రోత్సాహం, నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ , నాన్ అగ్రికల్చర్ (డైరీ, కోళ్ల, ఫిష్ యూనిట్లకు 50 లక్షల సబ్సిడీ తో) కార్యక్రమాలు, రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం ద్వారా స్వదేశీ ఆవుల రక్షణ , జాతుల అభివృద్ధి కొరకు, పాల ఉత్పత్తుల పెంపుదల కొరకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీలు అందిస్తుంది అన్నారు. లేబర్ ఇన్సూరెన్స్, ఈ శ్రమ్, హెల్త్ ఇన్సూరెన్స్, ఆయుష్మాన్ భారత్ లాంటి స్కీంలతో ప్రజల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేసిందన్నారు. అలాగే రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు , బలహీన వర్గాలు, దళిత, గిరిజన, మైనార్టీ, నిరుద్యోగుల సంక్షేమం, అభివృద్ధికోసం అనేక పథకాలను తీసుకువచ్చి , వారందరికీ చేయూతనిస్తోందన్నారు. పదేళ్ల సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే ప్రస్తుతం బడ్జెట్లో మరిన్ని కొత్త పథకాలను ప్రకటించిందన్నారు.పప్పు ధాన్యాల ఉత్పత్తికి, పండ్లు కూరగాయల ఉత్పత్తికి పీఎం ధన్ ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తుందన్నారు. అలాగే కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి 3 లక్షల నుండి 5 లక్షల వరకు పెంపు, క్యాన్సర్ తో పాటు 36 రకాల ప్రాణం తగ్గ వ్యాధులకు సంబంధించిన మెడిసిన్ పై కస్టం డ్యూటీ మినహాయించడం , ప్రభుత్వాసుపత్రిలో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడం , క్యాన్సర్ పేషెంట్లకు అవసరమైన మందులు చావుకోగా లభించే విధంగా బడ్జెట్లో కేటాయింపులు చేశారన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో సంపదను సృష్టించడం కోసం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత మెరుగుపరచడానికి, మహిళ అభివృద్ధి కోసం బడ్జెట్లో తగిన నిధులు కేటాయించారని తెలిపారు. దేశంలోని అన్ని వర్గాలను సంతృప్తిపరిచే విధంగా బడ్జెట్ ఉందన్నారు. ప్రజలను మాయ చేసే వాళ్లకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు మింగుడు పడడం లేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు ప్రతిపక్షాలకు, కొన్ని వర్గాలకు భయం కలిగించిందన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వికసిత్ భారత్ బడ్జెట్ ప్రోగ్రాం స్టేట్ కోఆర్డినేటర్ గంగిడి మనోహర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే బుడిగే శోభ, జిల్లా అధ్యక్షులు గంగా డి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి..

### కిషన్ సేల్ జిల్లా ఉపాధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి..

*మానకొండూర్, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు మండల పరిధిలోని జగ్గయ్యపల్లి, శ్రీనివాస్ నగర్ గ్రామాలలో కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం జోరుగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పట్టబద్రుల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ పార్టీతో నే సాధ్యమని, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని పట్టబద్రులు అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. గత ప్రభుత్వ బిఆర్ఎస్ పాలనలో పట్టబదుల సమస్యలను ఏనాడు పట్టించుకోలేదని ఆరోపించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ వందన రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామాంజనేయులు, గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల సత్తయ్య, రాజయ్య, మునుకుల శ్రీనివాస్ రెడ్డి, నల్ల శ్రీనివాస్, యువకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ భూతం తాడి చెట్టు ఎక్కింది

*చిగురుమామిడి, ప్రభాత వా*



ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టాలని, ప్రజా ఆరోగ్యాన్ని, జీవితాలను కాపాడాలని ప్రభుత్వం ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికి సక్సెస్ కాలేక పోతుంది. ఫలితంగా ప్లాస్టిక్ భూతం ప్రజలను అనారోగ్య పాలు చేస్తుంది. పై చిత్రం లో చూడండి ప్లాస్టిక్ ఏకంగా తాడి చెట్టు ఎక్కేసిన దృశ్యం చిగురుమామిడి మండలం లోని ఓ గ్రామం లో ప్రభాత వార్త కెమెరా కు శుక్ర వారం రోజున చిక్కడంతో క్లిక్ అనిపించడం జరిగింది. మండే ఎండలో తాడి చెట్టు పై నుండి వచ్చే కల్లును ప్లాస్టిక్ బాటిల్ లో నిల్వ చేయడాన్ని దారిన పోయే పలువురు ఆసక్తిగా చూస్తున్నారు. మట్టి తో తయారు చేసిన కల్లు కుండలకు బదులుగా ప్లాస్టిక్ బాటిల్లు వాడుతున్నారని అంటున్నారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-లండన్ నుండి వచ్చిన సైబర్ నేరస్తుడి అరెస్టు**
**-మెట్‌పల్లి సిఐ నిరంజన్ రెడ్డి**

మెట్ పల్లి,ప్రభాతవార్త:



సైబర్ నేరగాళ్ల పట్ల విద్యార్థులు, మహిళలు అప్రమత్తంగా ఉండాలని మెటుపల్లి సిఐ నిరంజన్ రెడ్డి అన్నారు.లండన్ నుండి వచ్చిన సైబర్ నేరస్థుడు షణ్ముఖ కృష్ణ యాదవ్ ను హైదరాబాద్ ఎయిర్ పోర్టులో అరెస్టు చేసి శుక్రవారం రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు. పట్టణంలోని పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సిఐ నిరంజన్ రెడ్డి వివరాలు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే.. మల్లాపూర్ మండ లంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన విద్యార్థి మామిడాల నీతీష్ కుమార్ ఉన్నత చదువులు చదివేందుకు లండన్ యూని వర్సిటీలో సీటు కోసం ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో భాగంగా టెలిగ్రామ్ యాప్ ద్వారా లండన్ లో ఉన్న షణ్ముఖ కృష్ణ యాదవ్ నితీష్ కుమార్ తో పరిచయం పెంచుకున్నాడు. తనది ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతి పట్టణమని లండన్ లో తాను చదువుకుంటున్నాని నితీష్ కుమార్‌కు తెలిపాడు. లండన్ వచ్చిన తర్వాత యూని వర్సిటీలో ఇండియా డబ్బులు చెల్లించాల్సి వస్తే అధిక మొత్తంలో చెల్లించాల్సి ఉంటుం దని నితీష్ కుమార్ ను నమ్మించాడు. తిరుపతి పట్టణం లోని తన బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేస్తే లండన్ యూనివర్సిటీలో డబ్బులు చెల్లించి రసీదు పంపిస్తానని షణ్ముఖ కృష్ణ యాదవ్ నమ్మ బలికాడు. అతని మాయ మాటలు నమ్మిన నితీష్ కుమార్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తిరుపతి టౌన్ బ్రాంచ్ లోని షణ్ముఖ కృష్ణ యాదవ్ అకౌంట్ కు స్థానిక బ్యాంకు నుంచి రెండు దపాల్లో రూ.6 లక్షలు పంపించి, యూనివర్సిటీలో డబ్బులు కట్టిన రసీదు పంపాలని నితీష్ కుమార్ లండన్ లో ఉన్న కృష్ణ యాదవ్ ను ఫోన్లో అడగగా.. పంపుతాని నమ్మబలుకుతూ కొన్ని రోజుల తర్వాత ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. దీంతో మోసపోయానని గ్రహించిన నితీష్ కుమార్ మల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో 2023 మే 27న నిందితుడిపై కేసు నమోదు చేశారు. తల్లిదండ్రులు డబ్బులు సమకూర్చడంతో కొద్దిరోజుల తర్వాత నితీష్ కుమార్ చదువు కునేందుకు లండన్ వెళ్లాడు. తనను మోసం చేసిన షణ్ముఖ కృష్ణ యాదవ్ ఆచూకీ తెలుసుకునేందుకు నితీష్ కుమార్ లండన్ లో తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. గురువారం షణ్ముఖ కృష్ణ యాదవ్ లండన్ నుంచి విమానంలో హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ కి రాగా.. ఇమిగ్రేషన్ అధికారులు నిందితుడైన షణ్ముఖ కృష్ణ యాదవ్ గురించి సీఐ నిరంజన్ రెడ్డికి సమాచారం ఇచ్చారు. సిఐ ఆదేశం మేరకు మల్లాపూర్ ఎస్ఐ రాజు హైదరాబాద్ వెళ్లి ఇమిగ్రేషన్ అధికారుల అనుమతితో నిందితుడైన షణ్ముఖ కృష్ణ యాదవ్ ను అదుపులోకి తీసుకున్నారు. పోలీసు విచారణలో మోసం చేసినట్లు షణ్ముఖ యాదవ్ అంగీకరించగా.. షణ్ముఖ కృష్ణ యాదవ్ తో పాటు అతనికి సహకరించిన అతని తండ్రి జయ రామయ్య పై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు. ఫోన్ లో, టెలిగ్రామ్ లో పరిచయమయ్యే గుర్తు తెలియని వ్యక్తులను నమ్మవద్దని,సైబర్ మోసాల బాధితులు తక్షణం 1930కి ఫోన్ చేయాలని సిఐ నిరంజన్ రెడ్డి యువకులకు సూచించారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్, పట్టభద్ర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాల్సిందిగా శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. కరీంనగర్ జిల్లా దళిత సంఘ సీనియర్ నాయకులు దామెర సత్యం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేందర్ రెడ్డి ఆల్ఫోర్స్ విద్యాసంస్థలను నెలకొల్పి 5000 మందికి పైగా ఉద్యోగ ఉపాధిఅవకాశాలు కల్పించారన్నారు. ఎంతోమంది విద్యార్థులను ఉన్నత చదువులు నేర్పించి డాక్టర్లు, ఇంజనీర్లుగా తీర్చిదిద్దినటువంటి ఘనత వారికి దక్కిందని ప్రచారం ద్వారా వివరించారు. ఎలాంటి రాజకీయ పదవులు లేకున్నా ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపిన విద్యావేత్త అయిన నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారం నిర్వహించిన వారిలో దళిత సంఘాల సీనియర్ నాయకులు బోలుమల్ల సదానందం,, దండి రవీందర్, పులి సుధీర్ స్థానిక మాజీ సర్పంచ్ రాగిశెట్టి నారాయణ, ఇబాదుల్లా ఖాన్ , దేవరాజ్, మామిడి శ్రీకాంత్, వెంకటేష్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి సాయం

గూడూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త ముత్యం వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు రూ. 5వేలు నగదు, బియ్యం సాయంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ మధు, అశోక్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్న అధికారులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండలంలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా స్పెషల్ టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని రెవెన్యూ పోలీస్ అండ్ మైనింగ్ డిపార్ట్మెంట్ సిబ్బందితో సహా స్పెషల్ టీంలు ఏర్పాటు చేయడం జరిగిందని తహసిల్దార్ ప్రసాద్ అన్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం ఇలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న రెండు టాక్టర్లను రెవెన్యూ ఇన్స్పెక్టర్ రేవంత్ రెడ్డి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. వర్షకొండ గ్రామంలో ఒకటి, పకీర్ కొండాపూర్ గ్రామ శివారులో మరొకటి పట్టుకొని పోలీసులకు అప్పగించినట్లు తాహసిల్దార్ వివరించారు. మండలంలో ఎవరైనా ఇసుక అనుమతి లేకుండా రవాణా చేస్తే మొదటిసారిగా 25వేల రూపాయల జరిమానా, రెండోసారి అయితే 50,000 జరిమానా, మూడోసారి అయితే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన

గూడూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లోనే కాకుండా స్వయం పరిపాలనా దినోత్సవ వేడుకలను ప్రాథమిక పాఠశాలలకు కూడా విస్తరిస్తున్నారు. చిన్న తరగతులకు చెందిన చిన్నారులుగా ఉన్న విద్యార్థులు ప్రత్యేక కట్టుబొట్టుతో పంతుళ్ల అవతారాలెత్తడాన్ని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు చూసి మురిసిపోతున్నారు. మండలంలోని మచ్చర్ల శివారు బేతంచెర్ల గిరిజన సంక్షేమశాఖ ప్రాథమిక పాఠశాలలో కూడా శుక్రవారం స్వయంపరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆ ఆవాస ప్రాంతానికి చెందిన పిల్లలను పాఠశాలకు రప్పించేందుకు విద్యా సంవత్సరం ఆరంభం నుండి పలు ప్రయోగాలు చేస్తున్న పాఠశాల హెచ్ఎం ముయ్యబోయిన వెంకన్న స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులను ప్రోత్సహించారు. పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు హెచ్ఎంగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు కూడా అందజేసి ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రేగ సాంబయ్య పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## నాటుసారా తయారు చేస్తే కఠిన చర్యలు

-గ్రామాలలో నాటుసారా గుడుంబా గంజాయి సమాచారం ఉంటే తెలపండి

**-ఎక్సైజ్ సి.ఐ శ్రీనివాస్**

వీర్నపల్లి ప్రభాత వార్త:



మండలంలోని మదిమల్ల,రంగంపేట, వదిర గ్రామాలలో శుక్రవారం రోజు ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన దాడులలో 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి ఐదు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని గుడుంబా తయారీ అనుమానితులను వీర్నపల్లి ఎమ్మార్వో ముందు బైండ్ ఓవర్ చేశామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు, నాటు సారా తయారీకి ఉపయోగ పడే ముడి సరుకులు అయినటువంటి బెల్లం పటిక సమాచారం ఉంటే తమకు తెలియజేసి సహకరించాలని మండల ప్రజలను ఈ సందర్భంగా కోరారు గ్రామాలలో గంజాయి నాటుసారా తయారీ సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని అన్నారు ఈ దాడులలో ఎక్సైజ్ సీ ఐ శ్రీనివాస్, డిటిఎఫ్ ఎస్ ఐ శైలజ, హెడ్ కానిస్టేబుల్ సర్దార్, కానిస్టేబుల్స్ రాజు, మల్లేష్, కిషోర్, వర్మ, రాకేష్, సుమన్, శంకర్ పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామానికి చెందిన దొడ్ల లచ్చయ్య తండ్రి రాజయ్య, 58సం,, మున్నూరు కాపు అనునాథుడు శుక్రవారం రోజున తేదీ 21.02.2025 ఉదయం అందాద 9 గంటల సమయంలో కుమ్మరికుంట గ్రామ శివారులోని తన మక్క పెరడికి నీళ్లు పారించడానికి వెళ్లగా అక్కడ బావిలో నుండి పైకి వచ్చే పైపు బావి లోపలికి జారినదని దాన్ని సరి చేయడానికి అని బావిలోకి దిగి అట్టి పైపులు సరి చేయుచుండగా ప్రమాదవశాత్తు నీట మునిగి నీళ్లలో ఉన్న మొట్లు,పొరక తట్టుకొని పైకి రాలేక అట్టి బావి లోని నీళ్లలో మునిగి చనిపోయినాడు అని మృతుడి యొక్క భార్య అయిన దొడ్ల కనకమ్మ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినైనదని జూలపల్లి ఎస్సై సిహెచ్. సనత్ కుమార్ తెలపడం జరిగింది.

## గంజాయి పట్టివేత

మేడిపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని మోహన్ రావు పేట గ్రామానికి చెందిన బాజాల రాజు అనే వ్యక్తి వద్ద నుండి గంజాయి పట్టుకున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం రాజు అనే వ్యక్తి గత కొంతకాలంగా గంజాయి తాగడానికి అలవాటు పడి గంజాయి కొనడానికి డబ్బులు లేక అట్టి గంజాయి ద్వారానే వ్యాపారం చేస్తే అధిక మొత్తంలో లాభం పొందవచ్చు అని నిర్ణయించుకున్నారు. గత రెండు నెలల నుండి మెట్పల్లి ప్రాంతానికి చెందిన గోల్కొండ హరీష్ అనునతని వద్ద నుండి గంజాయిని కొనుగోలు చేసి మేడిపల్లి, భీమారం పరిసర ప్రాంతలలో గంజాయి తాగే వ్యక్తులకు అమ్ముతున్నాడని,, అదేవిధంగా శుక్రవారం మేడిపల్లి శివారులోని ఎస్సారెస్పీ బ్రిడ్జ్ వద్ద ఉన్నాడని నమ్మదగిన సమాచారం రాగా ఎస్సై జి శ్యామ్ రాజు సిబ్బందితో పాటు తనిఖీ చేసి పట్టుకున్నారు. అతడి వద్ద నుండి 190 గ్రాముల గంజాయి ఇద్దరు పంచుల సమక్షంలో అట్టి గంజాయిని సీజ్ చేసి, అట్టి వ్యక్తిని కూడా పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి అప్పజెప్పామన్నారు. తదుపరి కేసు విచారణలో భాగంగా కోరుట్ల సీఐ బి సురేష్ బాబు అట్టి వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించిన్నట్లు తెలిపారు. ఎవరైనా వ్యక్తులు గంజాయిని అక్రమంగా కలిగి ఉన్న లేదా అమ్మిన లేదా గంజాయి సేవించిన చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడునని అంతేగాక యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని , భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని , పిల్లలను, వారి ప్రవర్తనను తల్లి తండ్రులు గమనిస్తూ ఉండాలని సిఐ బి. సురేష్ బాబు సూచించారు.

# చంద్రబాబును విమర్శించే హక్కు కేసీఆర్‌కు లేదు

### టిడిపి కోరుట్ల ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



చంద్రబాబును విమర్శించే హక్కు కేసీఆర్ కి లేదని కోరుట్ల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా తొమ్మిది ఏళ్ల సేవలందించిన నారా చంద్రబాబునాయుడు హైదరాబాద్ నగరానికి ఇంటర్నేషనల్ బిజినెస్, స్కూల్స్, ఫ్లైఓవర్,బ్రిడ్జిలు ,మాదాపూర్ లోని హైటెక్ సిటీ, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, అలాగే శివారు ప్రాంతాలలో ఇండస్ట్రియల్ పార్కులు,ఫార్మా కంపెనీలలో లక్షలాది మంది ఉద్యోగాలు, ఐటి రంగంలో ఎంతోమందికి ఉపాధి కల్పించి, అలాగే 2019 2020 సంవత్సరాలలో సంభవించిన కరోనా మహమ్మారికి వ్యాక్సిన్ కనిపెట్టిన ఘనత మన హైదరాబాద్ ఫార్మా కంపెనీలకు దక్కిందని ఈ ఘనత నారా చంద్రబాబునాయుడు కి దక్కిందన్నారు. ప్రజా నాయకుడిని విమర్శించే హక్కు స్థాయి బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి లేదని, కెసిఆర్ కరెంటు చార్జీల గురించి మాట్లాడుతూ మీరు పాలించిన పది సంవత్సరాలలో కరెంటు చార్జీలు పెంచలేదా, పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేల గురించి మీరు మాట్లాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కటకం మహదేవ్, బాలె మారుతి , గజల్లి రాజ్ గణేష్ , సిద్ధార్థ, నాగులు, పద్మ, అల్లె శాంతా ,వాణి ,విజయ, దివ్య ,మోనిక, సాధు మాసుల మంజుల ,జ్యోతి నాయకులు , నాయకురాలు పాల్గొన్నారు.

## ఎల్ఓసి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

మేడిపల్లి, ప్రభాతవార్త:

భీమారం మండలంలోని గోవిందారం గ్రామానికి చెందిన ఆర్. తిరుపతి కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం అస్పత్రిలో చేరారు. ఈ సందర్బంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విషయం తెలుసుకొని నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 2 లక్ష 50 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేయించారు. ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేశారు.

## కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

-భరోసా సంస్థ అధ్యక్షురాలు నసీమా

-విద్యార్థులకు బెల్టులు, స్టేషనరీ పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త:




విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు నసీమా అన్నారు. అంతర్గా మండలం కుందనపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు శుక్రవారం భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు నసీమా ఆధ్వర్యంలో బెల్టులు, స్టేషనరీ అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు అండగా భరోసా సంస్థ నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామసేవ సమితి అధ్యక్షురాలు చంద్రకళ, ఆర్‌కె గ్రూప్ డైరెక్టర్ ప్రవీణ్, పాఠశాల హెచ్ఎం లింగమూర్తి, పాఠశాల సిబ్బంది శారద, రవి, రాణి, సత్యనారాయణ, మాధవి తదితరులున్నారు.

## చిరుసత్కారం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1వ గనిలో హాలర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తూ ఐఎన్‌టియుసిలో ఫిట్ సహాయ కార్యదర్శిగా కొనసాగుతున్న కంకాల రమేష్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న కృషిని గుర్తించి ఫిట్ సెక్రటరీగా నియమించిన సందర్భంగా రామగుండం 33వ డివిజన్ ప్రజలు ఆయనను శుక్రవారం శాలువా కప్పి సత్కరించి, అభినందనలు తెలిపారు. సన్మానించిన వారిలో మద్దెల దినేష్, మేదరి శ్రీనివాస్, పెర్క శ్రీనివాస్, తలపల్లి రవి, వడ్లకొండ ఆకాశ్, పొగాకు గోవర్ధన్, దేగ శ్రీనివాస్ తదితరులున్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

ఓదెల ప్రభాతవార్త:



పురుగుల మందు తాగి గూడ దామోదర్ అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన గూడెంలో చోటుచేసుకుంది మృతుడు గుడా దామోదర్ తండ్రి పేరు రమేష్ వయసు 30 సంవత్సరాలు కులం మున్నూరు కాపు గూడెం గ్రామానికి చెందిన వ్యక్తి గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతూ ఉండేవాడని నిన్న తీవ్రమైన కడుపునొప్పి రాగా భరించలేక జీవితంపై విరక్తి చెంది ఏదో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు అని అతని తండ్రి గూడ రమేష్ వయసు 52 సంవత్సరాలు అను అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పొత్కపల్లి ఎస్సై దికొండ రమేష్ తెలిపినారు.

## చిలక్స్ బాక్స్ క్రికెట్ పారంభించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం రూరల్ మోతే రోడ్ జాఫర్ కట్టే మిషన్ దగ్గర శుక్రవారం రోజున చిలక్స్ బాక్స్ క్రికెట్ను ప్రారంభించి అక్కడ నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అనంతరం చిలక్స్ బాక్స్ క్రికెట్ పిచ్ స్థలాన్ని పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూ వరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

బీర్పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ తల ధర్మారం గ్రామానికి చెందిన పెద్ద గౌడు పర్వతం రాజన్న కుమారుని వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో. నాయకులు మాజీ ఎంపిటిసి నారపక రమేష్,సుశీన్, మాజీ సర్పంచ్లు మహిపాల్ రెడ్డి, నరేందర్,మారుతీ,రామచంద్రం గౌడ్, రమేష్, మధుకర్, మరియు వివిధ గ్రామాల నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

కథలాపూర్ - ప్రభాతవార్త:



ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం తాండ్రియాల గ్రామములో భారతీయ జనతా గ్రాడ్యుయేట్ అభ్యర్థి చిన్నమైలు అంజి రెడ్డి, టీచర్స్ అభ్యర్థి మల్క కొమురయ్య కు ఓటు వేయాలని ఓటర్స్ ని కలసి అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వర్రావు,కాసోజీ ప్రతాప్,పిడుగు ఆనంద్ రెడ్డి, మామిడిపెల్లి ప్రవీణ్, సునీల్,లక్ష్మణ్, రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## అభిషేకంతోనే శివుడు అనుగ్రహిస్తాడు

-శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు

డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ

కోరుట్ల, ప్రభాతవార్త:

శివుడు అభిషేక ప్రియుడుఖి కాబట్టి కేవలం భక్తితో అభిషేకం చేస్తే చాలు తృప్తి చెంది, ఆ పరమేశ్వరుడు మనలను అనుగ్రహిస్తాడని శృంగేరి శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో జరుగుతున్న శ్రీలింగ మహాపురాణ సప్తాహంలో భాగంగా శుక్రవారం 3వ రోజు ప్రవచనం కొనసాగింది. ఈ సందర్భంగా శర్మగారు మాట్లాడుతూ షోడశోపచార, పంచోపచార, అలంకార సేవలు ఏమి లేకుండా, శుద్ధ జలంతో ఖిఓం నమశ్శివాయఖి అంటూ మనస్ఫూర్తిగా అభిషేకిస్తే చాలు శివుడు ప్రసన్నం అవుతాడన్నారు. మృత్యువుకే మృత్యువైన శంకరుని పూజిస్తే అపమృత్యు దోషాలు తొలగిపోయి పూర్ణాయుష్షు చేకూరుతుందని లింగ మహాపురాణంలో చెప్పబడిందన్నారు. స్వయంగా పరమేశ్వరుడే ఆత్మ లింగంగా కొన్నిచోట్ల అవతరిస్తే, కొన్నిచోట్ల దేవాది దేవతలు ప్రతిష్ఠిస్తే ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాలు వెలిసాయన్నారు. వాటన్నింటిలోకెల్లా వారణాసిగా, కాశీ మహానగరంగా కీర్తించబడ్డ క్షేత్రం అత్యంత ప్రశస్తమైనదన్నారు. బ్రహ్మ సృష్టించిన ఈ లోకమంతా అంతమైనా కూడా శివుడు సృష్టించిన కాశీ పట్టణం మాత్రం అలాగే ఉంటుందని, అందుకే అంత్యకాలములో కాశీలో మరణించాలని, చనిపోయిన వారి అస్తికలు కాశీలోని గంగలో కలపాలని సనాతన ధర్మం చెబుతుందన్నారు. అంతటి మహత్తు కలిగిన పరమేశ్వరుని పూజిస్తే నిత్య జీవితంలో మనకు ఎదురయ్యే అన్ని కష్టాలు దూరమై, సుఖ సంతోషాలతో ఉండగలమని మహేశ్వరశర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్ష, కార్యదర్శులు మంచాల జగన్, బట్టు హరికృష్ణ, పురాణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజేంద్రప్రసాద్, నిర్వాహకులు నీలి కాశీనాథ్, వొటారి చిన్న రాజన్న, మంచాల రాజలింగం, రాచకొండ దేవ భూమయ్య, పొద్దుటూరి జలంధర్, రుద్ర సుధాకర్, శక్కరి అశోక్, రేగుల భూమానందం, కూరగాయల శ్రీహరి, వనపర్తి చంద్రం, మేడి కిషన్, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఎస్టీ వర్గీకరణ కొరకు కమీషన్ నియమించాలి

కేసముద్రం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

ఎస్టీ తెగల వర్గీకరణ కొరకు ప్రభుత్వం కమీషన్‌ను నియమించాలని తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్‌లు డిమాండ్ చేసారు. మండలంలోని బేరువాడ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన తుడుందెబ్బ సమావేశంలో వారు మాట్లాడారు. ఆదివాసీల హక్కులు, చట్టాలను సక్రమంగా అమలు చేయాలని జిఓనం.3 స్థానంలో కొత్త జిఓ జారీ చేసి ఏజెన్సీలో నూరు శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు చట్టం చేయాలని కోరారు. ఆదివాసీ ప్రాంతాల్లో గిరిజనేతరులు యధేచ్ఛగా ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని ప్లాట్లు చేసి రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపించారు.

# బీర్పూర్‌లో పట్టబద్రుల ఎన్నిక సన్నాహక సమావేశం

**-సమావేశంలో పాల్గొన్న పట్టభద్రులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

ప్రభాతవార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో త్వరలో జరగబోయే నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ కరీంనగర్ ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కార్యచరణలో భాగంగా బీర్పూర్ గ్రామంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ నరేందర్ రెడ్డి విజయానికి ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పట్టభద్రులకు ఉద్యోగస్తులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఉంటుందని త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని జరగబోయే ఎన్నికలలో కార్యచరణను విధివిధానాలను సంబంధించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెరుపురి సుభాష్ యాదవ్, మాజీ జెడ్పిటిసి ముక్క శంకర్ యాదవ్, మాజీ ఎంపీపీ మసార్తి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జోగి రెడ్డి,మాజీ యూత్ అధ్యక్షులు మల్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు అఖిల్



గౌడ్, మాజీ సర్పంచులు , ఉప సర్పంచ్ లో మాజీ ఎంపీటీసీలు వివిధ గ్రామాల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏడాది కాలంలోనే 56 వేల ఉద్యోగాలు

**-ఎమ్మెల్సీ ఎన్నిక ప్రతిష్టాత్మకమైంది**

**-కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

సారంగాపూర్ ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని మాజీ మంత్రి, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, అన్నారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అభ్యర్థి అధినేత వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా శుక్రవారం సారంగాపూర్ మండల కేంద్రం లో పట్టభద్రులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలోనే దాదాపు 56 వేలు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించింది అని అన్నారు . గత 10 ఏళ్ల బీఆర్ ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగాలు కల్పించిన పాపాన పోలేదన్నారు నిరుద్యోగులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ గడపగడపకు వెళ్లి పట్టభద్రులను కలిసి మన ప్రభుత్వం చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని అన్నారు పట్టభద్రుల ఓట్లు అడగాలని సూచించారు.గత ఎన్నికల్లో ఎలా కష్టపడ్డారో అదే ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కోసం మనందరం కష్టపడి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను, నాయకులను వారు నిర్దేశించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కాంగ్రెస్ ప్రతిష్టను ఇనుమడింపజేయడానిక, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు గెలుపు కు నాంది అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు కొండ్ర రామచంద్రారెడ్డి, ఎండి ఇబ్రహీం, పూర్ణచందర్ రెడ్డి ప్రసాద్ గౌడ్, నరసిం హారెడ్డి, సుధాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, అప్పలస్వామి, రామడుగు రవి, లక్ష్మారెడ్డి, గంగారం,రమణ, సత్యం రెడ్డి,బాదినేని లక్ష్మీ నారాయణ,బొడ్డుపల్లి రాజన్న,ఆకుల రాజిరెడ్డి, ఆసాది రాజం, నరసింహారెడ్డి, మల్లికార్జున్, అరికెల ప్రశాంత్, ఎగ్గం మల్లయ్య, కొత్త వంశీ, పాల సురేష్, పాల నరేష్, రమేష్, రాజ్ కుమార్, ఆసాది హరీష్,వాసం శ్రీను, సత్యం, మైపాల్ రెడ్డి, శరత్, చేకూటి శేఖర్,మల్లేష్ యాదవ్, ప్రేమానందం, ఆనంద రెడ్డి సతీష్, బాస మల్లన్న, బేరా మహేష్ తదితరులు పాల్గొన్నారు

# పెన్షనర్ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ఆంగ్ల మోజులో పడి మాతృభాష అయిన తెలుగును మరచిపోవద్దని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు.శుక్రవారం తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవంను నిర్వహించారు.ఈ సందర్భంగా తమ సర్వీసులో తెలుగు భాష లోనే కార్యాలయ ఫైళ్లు రాసిన పెన్షనర్లను హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా సన్మానించారు.ప్రభుత్వ వ్యవహారాలన్నీ ప్రజల భాష తెలుగులోనే నిర్వహించాలని ప్రభుత్వంను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లంవిజయ్,కోశాధికారి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు,కే.సత్యనా రాయణ,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,మహిళా కార్యదర్శి బొబ్బటి కరుణ,నారాయణ,దేవేందర్ రావు, చిట్ల గంగాధర్,పబ్బా శివానందం, మధుసూదన్ రావు,సూర్యనారాయణ రాజు,వి.ప్రభాకర్ రావు,కండ్లే గంగాధర్,,తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నియంత్రణకు కృషి చేయాలి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ మోతే హెల్త్ సెంటర్ ను రాష్ట్ర లెప్రసీ జేడీ డాక్టర్ జాన్ కుష్టు వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సందర్శించారు కుష్టు వ్యాధి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు ఈ సందర్భంగా కుష్టు వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాలి ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ వైద్యాధికారి శ్రీనివాస్ డాక్టర్ రవి శంకర్ సిబ్బంది పాల్గొన్నారు

# భారత్ స్వయం సమృద్ధికి ప్రభుత్వరంగ సంస్థల కృషి

సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం జాతీయ స్థాయి కీలక ఖనిజాల సదస్సు గోదావరిఖని, ప్రభాతవార్త. భారత్ స్వయంసమృద్ధి సాధించడానికి ప్రభుత్వరంగ సంస్థలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరామ్ అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో శుక్రవారం కీలక ఖనిజాలపై క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బ్యాటరీ వాహనాలు, సోలార్ విద్యుత్తు వినియోగం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో లిథియం, కోబాల్ట్, నికెల్ వంటి కీలకఖనిజాలకు అనూహ్య డిమాండ్ ఏర్పడుతోందని తెలిపారు. 2070 నాటికి భారత్‌ను కర్బన ఉద్గార రహిత నెట్ జీరో దేశంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇది నెరవేరాలంటే దేశీయ ఖనిజ పరిశ్రమల వారు క్రిటికల్ మినరల్స్ (కీలక ఖనిజాల) ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కీలక ఖనిజాలపై పరిశోధన, అన్వేషణ, ఉత్పత్తి వంటి విషయాలలో ప్రభుత్వ సంస్థల మధ్య సమన్వయం, సహకారం ఎంతో అవసరం అన్నారు. ఈ సదస్సులో ఐఐటీ హైదరాబాద్ డెరెక్టర్ డాక్టర్ బి.ఎస్.మూర్తి, సింగరేణి ఈడీ కోల్ మూమెంట్, జీఎం కో ఆర్డినేషన్ ఎస్. డి.ఎం.సుభాని, క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ ౖచెతన్యమొయి గంగూలీ, మేనేజింగ్ ౖడెరెక్టర్ సందీప్ హామిల్టన్, సింగరేణి జీఎంలు నోహర్, నారాయణరావు, మిథానీ, న్యూక్లియర్ ఫ్యూయల్ కార్పొరేషన్, వేదంతా తదితర కంపెనీల అధికారులు, ఐఐటి సంస్థల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## యాదవుల చైతన్యమే లక్ష్యంగా ముందుకు సాగుదాం

**అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్**

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామంలో శుక్రవారం రోజు నిర్వహించిన యాదవ సంఘ సమావేశంలో జగిత్యాల యాదవుల చైతన్యమే లక్ష్యంగా ముందుకు సాగుదామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు యాదవుల చైతన్యం సమస్యల పరిష్కారం సభ్యత్వాల ద్వార సంఘ బలోపేతం తదితర విషయాలు చర్చించడం జరిగింది అనంతరం సంఘ సభ్యులు మొత్తం 31 మంది సభ్యత్వం తీసుకోగ వారికి సభ్యత్వ రసీదులను అందించారు ఈ కార్యక్రమంలో ఒర్రె వేణు గోపాల్ యాదవ్ సంపతి రాందాస్ యాదవ్ దానవేణి మల్లయ్య యాదవ్ సింగణవేణి భూమయ్య యాదవ్ దానవేణి రాజ్ కుమార్ యాదవ్ వంగ శంకర్ యాదవ్ నడ్పి భూమయ్య యాదవ్ కొమురయ్య యాదవ్ మల్లేష్ యాదవ్ పెద్ద మల్లయ్య యాదవ్ వేల్పుల లక్ష్మి యాదవ్ సంపతి కొమురక్క యాదవ్ భూమక్క యాదవ్ చిన్న మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూ వరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ కేంద్రంలో శుక్రవారం అంతర్గాం గ్రామానికి చెందిన



రాజేశంగౌడ్ గారి అన్న కొడుకు గొడిసెల శ్రీనివాస్ గౌడ్ లక్ష్మి ల కుమారుడు అజయ్ గౌడ్‌హారిక ల వివాహం స్థానిక పొన్నాల గార్డెన్ లో జరగగా మాజీ మంత్రి సీనియర్ నాయకులు గొడిసెల రాజేశం గౌడ్ హాజరై నూతన వధవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో.. మాజీ గ్రంథాలయ చైర్మెన్ చంద్రశేకర్ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత,మాజీ మున్సిపల్ చైర్మన్ జి.ఆర్ దేశాయ్, సల్లూరి రాజు,మానాల కిషన్, పుల్లూరి సత్యనారయణ, మానాల పుల్లయ్య, కుమ్మరిపెల్లి సుధాకర్ రావు, అయిలేని శాంతపురావు, అడ్వకేట్ భూసారపు శ్రీనివాస్ గౌడ్, చంద్ర ప్రకాష్, అక్కనపెల్లి కాశీనాథం, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోతే శివారులో క్రికెట్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ మోతె గ్రామ శివారులో శుక్రవారం రోజున బాక్స్ క్రికెట్ చిల్లాక్స్ స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్ పట్టబద్రులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈ సందర్భంగా చిల్లాక్స్ క్రికెట్ నెట్ ప్రాక్టీస్ సెంటర్ క్రికెట్ కోచింగ్ సెంటర్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**-మేనిఫెస్టో కరపత్రం ఆవిష్కరణ**

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు కృష్ణారావు**

మెట్ పల్లి, ప్రభాతవార్త:

రాష్ట్రంలో పట్టభద్రుల సంక్షేమానికి అధికార కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎన్నికల మేనిఫెస్టో కరపత్రం శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని, అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ అని, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి నరేందర్ రెడ్డి పట్టుదలతో కృషి చేస్తారని, వారికి పట్టభద్రుల సమస్యలు అవగాహన ఉందని అన్నారు. పట్టభద్రులు తప్పకుండా మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా పట్టభద్రులకు అభివృద్ధి ఫలాలు అందుతాయని, కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీ మనుగడ లేకుండా పోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీ గా గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మండల అధ్యక్షుడు తిపిరెడ్డి అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, ఎర్రోళ్ల హనుమాండ్లు, యామ రాజయ్య, ప్రణయ్, గాజ రాజారెడ్డి ,సంతోష్ రెడ్డి, జెట్టి లక్ష్మణ్, సూర్య ,పాటిల్ జాకీర్ ,పుల్లూరు వెంకటేష్, అజీమ్, నాయిని సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేస్తా

## పెంట ప్రణయ్

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



వ్యక్తిగతంగా, రాజకీయంగా తనకు దారి చూపిన ఆ దేవతలు భౌతికంగా లేక పోయినా వారు.. వదిలి వెళ్లిన ఆశయ సాధన కోసం ఒక శక్తిగా తనను నిరంతరం ప్రేరేపిస్తూనే ఉంటారని కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పెంట ప్రణయ్ తేజ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కొమిరెడ్డి నివాస పార్టీ కార్యాలయంలో,పార్టీ నాయకుల మధ్య యువ క్రాంతి శిక్షణ తరగతుల సర్టిఫికెట్ ను మాజీ ఎమ్మెల్యే దంపతులు స్వర్గీయ కొమిరెడ్డి రాములు, జ్యోతక్కల చిత్రపటం ముందుంచి నివాళులర్పిస్తూ.. ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరవేయడానికి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి హోదాలో, సోదర కార్యకర్తల తోడ్పాటుతో నిరంతరం కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీపై తమకున్న క్రమశిక్షణ, విధేయత, అంకిత భావాన్ని తాను ఆదర్శంగా తీసుకొని అదేవిధంగా ముందుకు నడుస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎండి రైసుద్దీన్, మారంపల్లి శంకర్, కాజా అజీమ్, టీపీసీసీ ఫిషరీష్ రాష్ట్ర కార్యదర్శి పల్లికొండ ప్రవీణ్, పొన్నాల ఎల్లేష్, బండి నాగరాజు, రాజేందర్, తిరుపతి, అశోక్, వేణు, నరసయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## ట్రస్ట్ ఆధ్వర్యంలో 70వ పెళ్లికి పుస్తె మట్టెలు అందజేసిన ట్రస్ట్ సభ్యులు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాసవార్త:



ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో 70 వ పేదింటి మహిళ పెళ్ళికి పుస్తె మట్టెలు అందజే త శ్రీజ వారిది నిరుపేద కుటుంబమని ట్రస్ట్ వారు తెలుసుకొని వివాహానికి కావాల్సిన పుస్తెమట్టెలు,పట్టు చీర, 25 కేజీ బియ్యం సంచి మరియు బేసిక్ కిట్ ఇతర సామాగ్రి అమ్మాయికి అందించారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సుర్ర శ్రీనివాస్, శోభన్ రెడ్డి నవీన్ నరేష్ మనోజ్ రాజేష్ పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపిక

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలంలోని రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ గంగాధర్ శుక్రవారం తెలిపారు . జిల్లా స్థాయిలో అత్యున్నత ప్రతిభని కనబరచి రాష్ట్ర స్థాయి కి ఎంపికైన విద్యార్థులు బాలికల విభాగంలో 9వ తరగతి చదువుతున్న పి వైష్ణవి,కె శ్రీనిజా, ఎం. నిత్య .బాలుర విభాగంలో డి రాంచరణ్ ఎంపికైనట్లు పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జి. స్వప్న, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, వ్యాయా మ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ , గ్రామస్తులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు .

## సాగు నీటి కోసం రైతుల ఆందోళన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



సాగు నీటి కోసం వల్లంపట్ల రైతులు శుక్రవారం ఆందోళన చేపట్టారు . కెనాల్ నుండి గ్రామ బతుకమ్మ చెరువులోకి నీరు ఎక్కువ మోతాదులో వదలాలని ప్రతిమ కంపెనీ టిప్పర్లను అడ్డుకొని నిరసన తెలిపారు .గత కొద్ది రోజుల నుండి కాలువ ద్వారా నీటిని చెరువులోకి అధికారులు వదిలారు . వచ్చే తక్కువ మోతాదు నీళ్లకు ప్రాంత రైతులు కాలువలో మోటార్లు బిగించడముతో ఇప్పటి వరకు చెరువులోకి నీరు చేరడం లేదని రైతులు వాపోతున్నారు .కాలువ ద్వారా ఎక్కువ మోతాదులో నీరు వదిలి బతుకమ్మ చెరువు నిండేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కోరారు .లేని పక్షంలో పంట చేన్లు ఎండి పోయే అవకాశముందన్నారు .కెనాల్ ద్వారా ఎంత మోతాదులో నీరు పంపించాలో అంతే మోతాదులో నీరు వదిలామని సంబంధిత అధికారి సమరసేన వివరణ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో రైతులు కర్ల లక్ష్మణ్ , రంజిత్ ,కర్ల రాములు ,వనపర్తి ముత్తయ్య , కర్ల లచ్చయ్య ,కుర్ర రాజు , జనగామ రాజు, తిరుపతి తదితరులు ఉన్నారు .

## కళాశాలకు ఎగనామం పెట్టి పుస్తకాలు రాసి కోట్లకు గడించిన హరికృష్ణ

**బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు హరిప్రసాద్ విమర్శ**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీచేస్తున్న ప్రసన్న హరికృష్ణ ప్రభుత్వ ఉద్యోగిగా కళాశాలలో పనిచేసిన సమయంలో తాను చదవు చెప్పాల్సిన కాలేజీ విద్యార్థులను గాలికి వదిలేసి కోచింగ్ సెంటర్స్ కు అమ్ముడు పోయాడని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ విమర్శించారు. జగిత్యాలలో దేవిశ్రీ గార్డెన్స్ లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ పట్టబదులు నియోజకవర్గ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ ను గెలిపించాలని పట్టభద్రులను కోరారు.ప్రసన్న హరికృష్ణకు బిసిల మధ్యలో చీలికలకు ప్రయత్నం చేస్తున్నాడని చెబుతూ ఆయన బిజెపి పార్టీ కనుసన్నల్లో పనిచేస్తున్నాడని ఆరోపించారు. బిజెపికి హరికృష్ణ మధ్య జరిగిన ఒప్పందం ఏంటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పుడు తన సొంత ఎజెండాను అమలు చేసి తన దృష్టి పుస్తకాల తీయడం పైనసే పెట్టి తద్వారా కోట్ల రూపాయలు దండుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారని హరిప్రసాద్ చెప్పారు.ప్రసన్న హరికృష్ణ అక్రమంగా కోట్ల రూపాయలు సంపాదించుకొని ఇప్పుడు ఎమ్మెల్సీగా పోటీ చేస్తూ కేవలం డబ్బులు సంపాదనే లక్ష్యంగా అతను రాజకీయాలకు వచ్చారని మండిపడ్డారు.హరికృష్ణ ను నమ్మడానికి బిసిలు అమాయకులు కారని అతడు ఉద్యోగంలో ఉన్న కాలంలో ఏనాడు బిసి ఉద్యమంలో పాల్గొనలేదని కనీసం తెలంగాణ ఉద్యమంలో కూడ జై తెలంగాణ అని నినాదం చేసిన సందర్భాలు లేవని పేర్కొన్నారు. పేద విద్యార్థుల కోసం హరికృష్ణ చేసిందేమీ లేదన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ కి నాకు ఓట్లు వెయ్యాలనీ, టీచర్ ఎమ్మెల్సీ కి బిజెపి అభ్యర్థికి వెయ్యాలని తన అనుచరుల ద్వారా ప్రచారం చేస్తున్నారనీ విమర్శించారు. ప్రసన్న హరికృష్ణ ఒక బడి దొంగ తను చదువు చేసిన బడిలో ఎంతోమంది విద్యార్థుల ఉన్నతమైన స్థానంలో ఉన్నారో చెప్పాలని ప్రశ్నించారు. నేను కోచింగ్ ఇవ్వడం ద్వారా ముప్పై వేల మంది విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చాయని చెప్పటానికి సిగ్గు ఉండాలన్నారు.ఇప్పుడు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీలందరూ చాలా అప్రమత్తంగా ఉండి బీసీలలో చీలిక తెచ్చే కుట్రలు చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ ను గెలిపించాలని బీసీ సమాజాన్ని కోరుతున్నానని అని బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ కోరారు.ఈ సమావేశంలో బిసి కుల సంఘాల ఐక్యవేదిక నాయకులు గొట్టం మహేష్, పొన్నం అనిల్ గౌడ్, పూసాల రణధీర్ రారోజుల శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నేతలు ప్రచారం

**నరేందర్ రెడ్డి కి ఓటు వేసి ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి**

తంగళ్ళపల్లి,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ జే టోని,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క శేఖర్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్,ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఓటర్లను కలుస్తూ కాంగ్రెస్ నేతలు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీ ఇవ్వాలని ఓటర్లను వారు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్, నాయకులు లింగాల భూపతి,మచ్చ శ్రీనివాస్,పెద్దూరు తిరుపతి,రాపెల్లి ఆనందం,సుద్దాల శ్రీనివాస్, సుద్దాల కరుణాకర్,బండి పరుశురాం, ఏగుర్ల ప్రశాంత్,ఎగుర్ల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు..



# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డిని గెలిపించుకోవాలి

**-భాజపా జిల్లా నూతన అధ్యక్షులు రెడ్డబోయిన గోపి**
**-శాలువాతో సన్మానించిన మండల అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్**

వీర్నపల్లి ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శుక్రవారం రోజు మండల అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన అధ్యక్షులు రెడ్డబోయిన గోపి హాజరి కావడం జరిగింది ఈ సందర్భంగా భాజపా జిల్లా నూతన అధ్యక్షులు గోపిని మండల అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ మండల నాయకులతో కలసి శాలువాతో సన్మానించారు అనంతరం అయన మాట్లాడుతూ మండలంలోని పట్టభద్రులు అందరూ బిజెపి వైపు ఉన్నారని బిజెపికి పట్టం కడతారని అన్నారు ఎన్నో హామీలతో కాంగ్రెస్ పార్టీ రాష్టంలో అధికారం లోకి వచ్చిందని అధికారం చేపట్టక నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందించలేదని అన్నారు ఎన్నికల ముందు చాలా హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని అన్నారు పట్టబద్రులు ఉపాధ్యాయులకు ఏ కష్టం ఎదురైనా భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుంది అని అన్నారు ఉపాధ్యాయులు అందరూ మల్క కొమురయ్య ఓటేసి వేసి గెలిపించాలని అన్నారు పట్టబద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డిని గెలిపించుకోవాలని అన్నారు మూడు స్థానాలను కైవసం చేసుకుంటాం అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు, సీనియర్ నాయకులు బందారి మహేష్, బట్టు పీర్యా నాయక్ ,బానోత్ శ్రీనివాస్ నాయక్, లకావత్ రాజు నాయక్, మాలోత్ ప్రకాష్ నాయక్ ,భూక్యా రమేష్ నాయక్, బాజిరెడ్డి,మడుగుల లక్ష్మీరాజు, భూక్యా దర్సింగ్, తిరుపతి,పోతారం నరేష్,కుమటం రవి, బానోత్ రాజు నాయక్, మామిండ్ల మోహన్,మల్లయ్య, తిరుపతి, సుమన్, బోడ వెంకటేష్, మానల రజనీకాంత్, జీవన్,అరవింద్, మూడ్ రఘుపతి,సంతోష్, తదితరులు పాల్గొన్నారు

# సామాన్య రైతును అరెస్టు చేయడం హేయమైన చర్య

## రైతు రాజిరెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్ నేతలు

తంగళ్ళపల్లి,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనతో సిరిసిల్లలో ఎమర్జెన్సీ రోజులు వచ్చేలా ఉన్నాయన్నారు. సామాన్య రైతును అరెస్టు చేయడం ఏమైనా చర్య అన్నారు.ప్రశ్నిస్తే కేసులు,అక్రమ అరెస్టులు చేయడం అప్రజా స్వామికమన్నారు.ప్రజా పాలన మాటున కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నరు అని మండిపడ్డారు.సాధారణ రైతులను సైతం అరెస్టు చేసి జైల్ కు పంపడం ఏంటని ప్రశ్నించారు. రైతు బంధు ఇవ్వరు,రైతు రుణమాఫీ చేయరు కానీ,రైతులను జైలు లకు పంపుతారా అంటూ ఫైర్ అయ్యారు.సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టడానికే కలెక్టర్ సిరిసిల్లకు వచ్చినట్లు ఉందన్నారు.అనారోగ్యంతో బాధపడుతున్న జిల్లెళ్ళ గ్రామానికి చెందిన ఓ సామాన్య రైతు అబ్బుడి రాజిరెడ్డిని అక్రమంగా ఆరెస్ట్ చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.25 ఏండ్ల క్రితం సర్వే నెం 1183లో 30 గుంటల భూమిని కొనుగోలు చేస్తే అప్పటి కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వంలో పీఓటీ చట్టం ప్రకారం పట్టా చేశారు అని గుర్తు చేశారు.రాజకీయాలకు సంబంధం లేని సాధారణ రైతును అరెస్టు చేయడంలో అంతర్యమేంటో అర్థం కావడం లేదన్నారు. అధికారుల చేత పిటిషన్ ఇప్పించి మరి కేసులు చేస్తున్న వైనం సిరిసిల్లలోనే చూస్తున్నాం అని అన్నారు.రైతులకు న్యాయం చేయాలి కానీ,సామాన్య రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదు అని అధికారులు కూడా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.అక్రమ కేసులకు భయపడేది లేదు అని బిఆర్ఎస్ పార్టీ తరఫున పోరాడుతామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు రాజన్న, మాట్ల మధు,అంకారపు రవీందర్, ముత్యం రెడ్డి,ప్రేమ్,సంజీవ్ గౌడ్,అనిల్ గౌడ్,అఫ్రోజ్ తదితరులున్నారు..

## గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నేతలు ప్రచారం

**- నరేందర్ రెడ్డి కి ఓటు వేసి ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి**

తంగళ్ళపల్లి,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ జే టోని,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క శేఖర్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్,ఆదిలాబాద్,నిజామాబాద్,మెదక్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఓటర్లను కలుస్తూ కాంగ్రెస్ నేతలు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీ ఇవ్వాలని ఓటర్లను వారు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్, నాయకులు లింగాల భూపతి,మచ్చ శ్రీనివాస్,పెద్దూరు తిరుపతి,రాపెల్లి ఆనందం,సుద్దాల శ్రీనివాస్,సుద్దాల కరుణాకర్,బండి పరుశురాం,ఏగుర్ల ప్రశాంత్,ఎగుర్ల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:

పట్టభద్రుల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన చిన్న మైల్ అంజిరెడ్డి, ములక కొమురయ్యల గెలుపు బిజెపి కార్యకర్తలు ప్రచారం కొనసాగించారు .మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్ట భద్రులను ,ఉపాధ్యాయులను కోరారు . ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ ,నాయకులు బాలరెడ్డి , బత్తిని సాయన్న, అమ్ముల అశోక్, దేశెట్టి శ్రీనివాస్,శ్రీనివాస్,యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, కమలాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చౌడాలమ్మ జాతరలో మాజీ ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలంలోని సోమారం పేట గ్రామంలో జరిగిన చౌడాలమ్మ జాతరలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శుక్రవారం పాల్గొన్నారు . అంగరంగ వైభవంగా సాగిన చౌడాలమ్మ జాతరలో పాల్గొని మొక్కు తీర్చుకున్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు సిద్ధం వేణు ,రాజిరెడ్డి ,బుర్ర బాలకిషన్,రాములు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి

**– ఎమ్మెల్యే కవ్వంపల్లి**

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలంలోని సోమారం పేట గ్రామ ప్రజలు సుఖ సంతోషాలు , అస్టఐశ్వర్యాలతో జీవించాలని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు . గ్రామంలో జరిగిన చౌడాలమ్మ జాతరలో ఎమ్మెల్యే శుక్ర వారం పాల్గొన్నారు . ప్రత్యేక పూజలు చేశారు . అంగరంగ వైభవంగా సాగిన చౌడాలమ్మ జాతరలో మొక్కు తీర్చుకున్నారు . తల్లి ఆశీస్సులు ప్రజ లపై ఉండాలని కోరారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రమణారెడ్డి ,నాయకులు పసుల వెంకట్ ,వినయ్ కుమార్ ,రజనీకాంత్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త



## మృతుని కుటుంబసభ్యులను పరామర్శించిన కేకే మహేందర్ రెడ్డి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన మాజీ కౌన్సిలర్ బుర్ర శంకరయ్య గౌడ్ కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నియోజక వర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి పరామర్శించారు. సిరిసిల్ల పట్టణంలోని అనంతనగర్ లో శంకరయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ యాదగిరి గౌడ్ ని కుటుంబ సభ్యులతో కేకే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోనె ఎల్లప్ప , శ్రీకాంత్ , బుర్ర రామచంద్రం , బుర్ర అంజయ్య , బుర్ర రామస్వామి గుండ్లపెల్లి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన డిగ్రీ కళాశాలలో మాతృభాషా దినోత్సవం

తంగళ్ళపల్లి,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ కవి జూకంటి జగన్నాథం హాజరై మాతృభాష యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జయ,వైస్ ప్రిన్సిపాల్ రెహనా ఇఫ్పత్, తెలుగు విభాగ అధ్యాపకులు విజయ,లావణ్య, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## టీ స్టాల్‌ని తొలగించిన మున్సిపల్ అధికారులు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



పట్టణంలోని బతుకమ్మ ఘాట్ ప్రాంతంలోని టీ స్టాల్ ని శుక్రవారం మున్సిపల్ అధికారులు తొలగించారు. పట్టణంలో గత రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ పలు వార్డులను పరిశీలించారు. బతుకమ్మ ఘాటు వద్ద టీ స్టాల్ ఎన్నికల కొడుకు నిబంధనగా ఉన్నందున మూసివేయాలని అధికారులకు ఆదేశించారు . బతుకమ్మ ఘాటు వద్ద కేటీఆర్ బొమ్మ కలిగి ఉన్న టీ స్టాల్ ని మున్సిపల్ అధికారులు ట్రాక్టర్ పై తరలించారు

# నిరుద్యోగులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**-సమాచార ,సాంకేతిక శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

ధర్మపురి ప్రభాతవార్త:



గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఉద్యోగ అవకాశాలు కల్పించే విషయంలో నిర్లక్ష్యం వహించిందని, నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని సమాచార సాంకేతిక శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. కరీంనగర్ , నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మపురి నియోజక వర్గంలోని బ్రాహ్మణ సంఘ భవనంలో శుక్రవారం పట్టభద్రులు, కాంగ్రెస్ నాయకులతో సమా వేశాన్ని నిర్వహిం చారు. ఈ సమావేశానికి హాజరైన శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 56 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలుపుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గత కొన్ని సంవత్సరాల నుండి విద్యాసంస్థలను నిర్వహిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, వేలాదిమంది విద్యార్థులు తన విద్యాసంస్థల్లో చదువుకొని ఉన్నత స్థాయికి చేరారని అన్నారు. ప్రభుత్వ విప్ అడ్లూరి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయం కోసం ప్రతీ కార్యకర్త ఇంటింటికీ వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ధర్మపురిలోని. సంస్క ృతాంధ్ర కళాశాల గతంలో మూతపడిందని, గత బిఆర్ ఎస్ ప్రభుత్వం అట్టి కళాశాలను నిర్లక్ష్యం చేసిందని, తిరిగి ముఖ్యమంత్రి సహకారంతో పునః ప్రారంభం చేయించామని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ. ప్రైవేట్ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తానని, అలాగే నిరుద్యోగుల సమస్యల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్, వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, చీపిరిశెట్టి రాజేష్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యతరగతి కుటుంబాలకు విద్య అందించిన వ్యక్తి నరేందర్ రెడ్డి

**-నరేందర్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కడు పాటుపడాలి**

**-ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మధ్యతరగతి కుటుంబాలకు విద్యను అందించిన వ్యక్తి నరేందర్ రెడ్డి అని అతని గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో జగిత్యాల రూరల్ మండలం ముఖ్య కార్యకర్త సమావేశంలో పాల్గొన్నారు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూరాబోయే పట్టభద్రుల ఎన్నికలలో నరేందర్ రెడ్డి నీ గెలుపు దిశగా కృషి చేయాలి అని కార్యకర్తలకు సూచించారుగతంలో నేను పట్టభద్రుల ఎన్నికలలో పోటీ చేసినప్పుడు ప్రతి ఒక్కరు 2018 శాసనసభ ఎన్నికలలో గెలుపు పొందలేనప్పటికీ పట్టభద్రుల ఎన్నికలలో కసితో పనిచేసి మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలిచే విధంగా ఉమ్మడి నాలుగు జిల్లాల కార్యకర్తలు అభిమానులు పార్టీలకతీతంగా నాకు 50 ఓటుకు వచ్చేసరికి 36,000 మెజారిటీతో గెలుపుకు తోడ్పడ్డారు మళ్లీ పట్టభద్రుల స్థానానికి పోటీ చేసే అవకాశం వచ్చినప్పటికీ పరాజయాలు డబ్బు నాతో కాదని పోటీ నుండి విరమించుకున్నానుపార్టీ పోటీ చేయాలని సూచించినప్పటికీ పోటీ చేసే ఆలోచన చేయలేదుమరి నా స్థానాన్ని ఎవరు ఫుల్ ఫిల్ చేస్తారు అనుకున్న కానీ అదృష్టం కొద్దీ మనకు ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి అభ్యర్థిగా ఎంపికయ్యాడుఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి విద్యావంతుడు మంచి పేరున్న వ్యక్తి అందుకే పార్టీ ఆలోచించి పోటీలో ఉంచిందిగతంలో మన ప్రాంతవాసులు గుంటూరు, నెల్లూరు వెళ్లి విద్యను పొందేవారు తదుపరి నారాయణ శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యాసంస్థలు మధ్యతరగతి కుటుంబాలకు భారం కావడంతో ఆ సమయంలో మధ్యతరగతి కుటుంబాలకు తోడుండే విధంగా ఆల్ ఫోర్స్ విద్యాసంస్థలను ఏర్పాటు చేసి లక్షలాదిమంది విద్యార్థులను ప్రతిభావంతులు చేసిన ఘనత నరేందర్ రెడ్డిది ఒకసారి మన అభ్యర్థి మన ప్రత్యర్థి అభ్యర్థి పోల్చుకున్నప్పుడు మన అభ్యర్థి విద్యావంతుడు లక్షలాది విద్యార్థి విద్యార్థులకు బోధనను కల్పించేవారు మరి ప్రత్యర్థి అభ్యర్థి రియల్ ఎస్టేట్ వ్యాపారం ఇతర కార్పొరేట్ వ్యాపారం చేసేవారుఅభ్యర్థుల ఇద్దరిని పోల్చుకొని ఎవరు మెరుగైన వారు ఎవరు విద్యావంతులు ఎవరు రేపు మనకు మన ఉద్యోగ



కల్పనలో తోడ్పడతారని ఆలోచించి ఓటు వేయాలని సూచించారు ప్రతి ఓటర్ కి మనం ఈ విషయం తెలపాలని సూచించారుఇతర రాష్ట్రాలలో మూడు సంవత్సరాలలో 50 వేల ఉద్యోగ కల్పన సమకూరుస్తే తెలంగాణ రాష్ట్రంలో మొదటి సంవత్సరంలోనే 56,000 ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదిగత ప్రభుత్వం కల్పించలేని టెట్ పరీక్ష నిర్వహణ డీఎస్సీ మన నూతన ప్రభుత్వం రాగానే టెట్ పరీక్ష నిర్వహణ డీఎస్సీ ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందిప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు ప్రమోషన్స్ మరియు 1 వ తేదీన జీత భత్యాలు వచ్చే విదంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ లో నూతన ప్రభుత్వం కల్పిస్తుందిఈ విషయాలన్నీ ప్రతి ఓటరు కలిసి వివరించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సూచించారు...

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

గొల్లపల్లి ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని అబ్బపూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల పథకాల అమలు లో భాగంగా గొల్లపల్లి మండలంలోని అబ్బాపూర్ గ్రామాన్ని ఎంపిక చేయగా గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మిస్తున్న ఇండ్లను కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ ఖాళీ స్థలం ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తెలియపరచి మార్కౌట్ ఇచ్చి నిర్మాణాలు చేసుకునే విధంగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అబ్బపూర్ శివారులో గల ఆయిల్ ఫామ్ నర్సరీని సందర్శించి నర్సరీలో గల వివిధ రకాల ఆయిల్ ఫామ్ మొక్కలు వాటి సరఫరా వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ రఘువరన్, తాసిల్దార్ వరంధన్, అబ్బపూర్ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో రామిరెడ్డి, ఎంపీ ఓ సురేష్ రెడ్డి, ఏఈపిఆర్ కళ్యాణ రెడ్డి, ఏపీవో వేణు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, హర్టికల్చర్ అధికారి, ఏఈఓ తదితరులు పాల్గొన్నారు

# అడవి జంతువుల దాహం తీర్చేందుకే నీటి నిల్వలు

**ఎఫ్ ఎస్ ఓ పద్మాలత**

వీర్నపల్లి ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం కంచర్ల ఫారెస్ట్ బిట్ అల్మాస్ పూర్ సెక్షన్ పరిధిలో అడవి జంతువులు వన్య ప్రాణుల సంరక్షణ ధ్యేయంగా అటవీ శాఖ అధికారులు రోడ్డుకు ఇరువైపులా నీటి నిల్వ కోసం ఏర్పాటు చేసిన సిమెంట్ రింగులలో ట్యాంకర్లతో నీటిని నింపి అడవి జంతువుల దాహం తీర్చున్నారు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు




# త్రాగునీటికి తన్లాట...!

**- మరమ్మత్తుకు నోచుకోని చేతి పంపులు...!**

**- ప్రజలు గోసపడుతున్న పట్టించుకోని అధికారులు...?**





రామగిరి ప్రభాతవార్త:

మండలంలోని కల్వచర్ల నుండి లద్నాపూర్ వరకు ఫోర్ వే లైన్, సెంట్రల్ లైటింగ్ కోసం రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా మొరం పోసి రోడ్డు ఎత్తును పెంచారు. దీంతో ప్రధాన రహదారి ఉన్నదానికంటే ఎత్తు పెరగడంతో పక్కనే ఉన్నటువంటి మూడు చేతి పంపులు నీటి సౌకర్యానికి వీలు లేకుండా, చేతిపంపులను వాడ రాకుండా రోడ్డు కోసం వేసిన మోరంలో పాతుకుపోయాయి. నాగేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మూడు చేతిపంపులు, రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఒక పంపు నిరుపయోగంగా మారాయి. ఈ విషయమై ఆర్ అండ్ బి అధికారులను, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను చేతి పంపులు చేతికి అందే విధంగా వాటి ఎత్తు పెంచి వినియోగంలోకి తీసుకురావాలని ఫోన్ ద్వారా సంప్రదించగా వారికి ఏమాత్రం సంబంధం లేదు అన్నట్టుగా మాట్లాడడం విడ్డూరం. ఈ సమస్యపై ఇప్పటికే వార్త దినపత్రికలో ప్రచురితమైనప్పటికీ అధికారుల తీరు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు కనిపిస్తుంది. మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి చేపట్టిన వెంటనే రామగిరి మండల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న సంగతి తెలిసిందే. మండలంలోని ప్రధాన రహదారి ఫోర్ వే లైన్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం కోసం ఒక ప్రణాళికతో ముందుకు వెళ్తూ రామగిరి మండలానికి మహర్దశ తీసుకువస్తున్నారు. కాని అధికారుల తీరు మాత్రం సంబంధిత సమస్యలపై స్పందన కరువైంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వేసేవి కాలం రానున్న సందర్భంలో చేతిపంపులను వినియోగంలోకి తీసుకొచ్చి ప్రజల అవసరాలను తీర్చాలని స్థానికులు కోరుతున్నారు. చేతిపంపులు వినియోగం లోకి తేవడానికి చర్యలు తీసుకుంటాము డి.ఎల్.పి.ఓ కొమ్మెర సతీష్చేతి పంపులను వినిగంలోకి తీసుకురావడానికి సంబంధిత అధికారులతో మాట్లాడి, ప్రజల నీటి కష్టాలు తొలగించేలా చర్యలు తీసుకుంటామని డిఎల్పిఓ కొమ్మెర సతీష్ తెలిపారు.

## తొందర్లోనే వస్తా ...

# దుకాణం మళ్ళీ నేనే ఓపెన్ చేస్తా

**- హోటల్ నిర్వాహకుడు, బాధితుడు శ్రీనివాస్‌తో ఫోన్లో మాట్లాడి భరోసానిచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

కేటీఆర్ బొమ్మ పొట్టుకున్నాడనే కక్షతో రేవంత్ రెడ్డి ప్రభుత్వ చర్యల వలన రోడ్డున పడ్డ హోటల్ నిర్వాహకుడు, బాధితుడు శ్రీనివాస్ తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫోన్లో మాట్లాడారు. తొందర్లోనే వస్తా దుకాణం కొత్తది పెట్టించి నేనే ప్రారంబిస్తానని తెలిపారు. తమ్ముడు శ్రీనివాస్ అధైర్యపడకు నీ కుటుంబ బాధ్యత నాది అంటూ భరోసానిచ్చారు. కేవలం కేటీఆర్ ఫొటో ఉందనే నెపంతో కక్షగట్టిన రేవంత్త్ రెడ్డి ప్రభుత్వం అధికార అహంకారంతో ట్రేడ్ లైసెన్స్ లేదనే సాకుతో సిరిసిల్ల పట్టణంలోని బతుకమ్మ ఘాటు వద్ద శ్రీనివాస్ నడుపుకుంటున్న చాయ్ దుకాణాన్ని రెండు రోజుల క్రితం సీజ్ చేశారు. అంతటితో ఆగని అధికారులు ఈరోజు క్రేన్ తో శ్రీనివాస్ చాయ్ డబ్బాను తొలగించి ట్రాక్టర్ లో తీసుకెళ్లిపోయారు. చాయ్ హోటల్ నడుపుకుంటే కాని పూట గడవని శ్రీనివాస్ కుటుంబం రోడ్డున పడింది. దింతో స్పందించిన కేటీఆర్ బాధితుడి శ్రీనివాస్ తో ఫోన్లో మాట్లాడి భరోసానిచ్చారు.

# టెన్త్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్,(ప్రభాతవార్త):**

పదవ తరగతి(టెన్త్) పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి, చీఫ్ సూపరింటెండెంట్లను ఆదేశించారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం పదవ తరగతి పరీక్షలపై చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లకు ఓరియంటేషన్ శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూపరింటెండెంట్లు ప్రతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించాలని, అక్కడ అన్ని వసతులను పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి గదిలో ఫ్యాన్లు, లైట్లు ఉండేలా చూడాలని, మరుగుదొడ్లు వినియోగంలో ఉండాలన్నారు. విద్యార్థులందరికీ



తాగునీరు వసతి కల్పించాలని తెలిపారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి పరీక్షా కేంద్రంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తామని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పరీక్షకు ముందు ప్రతి విద్యార్థికి ఓఆర్ఎస్ ద్రావణం అందించాలని సూచించారు. గుర్తింపు పొందిన వారు మినహా పరీక్ష కేంద్రంలోకి ఎవరినీ అనుమతించరాదని ఆదేశించారు. ఇన్విజిలేటర్లు గంట ముందు కేంద్రానికి చేరుకోవాలని అన్నారు. విద్యార్థులు కూర్చోవడానికి మంచి ఫర్నిచర్ వాడాలని, మాల్ ప్రాక్టీస్ కి అవకాశం ఇవ్వరాదని తెలిపారు. దివ్యాంగులు పరీక్ష రాసేందుకు సౌకర్యవంతమైన ప్రదేశాన్ని ఎంపిక చేయాలని అన్నారు. వీలైన చోట్ల ఎంట్రీ, ఎగ్జిట్ ఒకే గేటు నుంచి ఉండేలా చూడాలని అన్నారు. నిబంధనలు అనుసరించి 10వ తరగతి పరీక్షలు సాఫీగా సాగేలా చూడాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.



ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ బ్యాలెట్ పేపర్ల పరిశీలన

**కరీంనగర్,(ప్రభాతవార్త):**

మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల సమక్షంలో బ్యాలెట్ పేపర్ల పరిశీలన కార్యక్రమం కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం జరిగింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బ్యాలెట్ పేపర్ పరిశీలనలో పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి బ్యాలెట్ పేపర్ ను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఏదైనా బ్యాలెట్ పేపర్లు రిమార్కులు ఉంటే నిర్దేశిత ఫారం పూరించాలని, ఆ బ్యాలెట్ పేపర్ వరుస సంఖ్య నమోదు చేయాలని తెలిపారు. ఎన్నికల సంఘం నుంచి వచ్చిన ప్రతి బ్యాలెట్ పేపర్ అభ్యర్థుల సమక్షంలో అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. బ్యాలెట్ పేపర్ల పై ఉన్న వరుస సంఖ్య, ఫోటోలు, అభ్యర్థుల పేర్లు తదితర వివరాలను సరిచూశారు. అభ్యర్థులు, అభ్యర్థుల తరఫున వచ్చిన ఏజెంట్లు బ్యాలెట్ పేపర్ల తనిఖీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు



# ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపు

**మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయ**

**శంకరపట్నం, (ప్రభాతవా**

శంకరపట్నం మండలంలో గ్రాడ్యుయేట్ల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి విజయానికి కార్యకర్తల కృషి చేయాలన్నారు శంకరపట్నం మండలం మొలంగూర్‌లోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మండలంలో గ్రాడ్యుయేట్లు 1963 మంది పట్టభద్రులు ఉన్నారు. విద్యలో ముందుండి, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ గ్రాడ్యుయేట్లు ప్రాంత అభివృద్ధికి బలమైన ఆధారం. వారి త్యాగాలు, ఆలోచనా విధానం సమాజంలో మార్పు తీసుకువచ్చే శక్తిని కలిగి ఉంది" అని ప్రశంసించారు. రాబోయే ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పూట్కూరి నరేందర్ రెడ్డి మొదటి ప్రాధాన్యతగా ఓటుతో వేసి గెలిపించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ విజయానికి నిరుద్యోగ యువతకు అండగా ఉంటుంది. పార్టీ ఏర్పాటైన తర్వాత కేవలం ఒక సంవత్సరంలోనే 55వేలపైగా ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నీ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంటు ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు గారు ,గిరిదిద సభ్యులు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ గారు, మండల అధ్యక్షులు గోపాగోని బస్వయ్య గౌడ్ శ్రీ మత్స్య గిరింద్ర స్వామి దేవాలయ చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొజ్జ చంద్రమోళి యూత్ కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ యువజన కాంగ్రెస్ నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




# కరీంనగర్ వార్త



# శాతవాహనలో మాతృభాషా దినోత్సవం

**కరీంనగర్ టౌన్, (ప్రభాతవార్త):**

శాతవాహన విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ కళాశాలలో తెలుగు,ఉర్దూ, ఆంగ్ల విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సూరేపల్లి సుజాత మాట్లాడుతూ అన్ని భాషలలో మాతృభాష గొప్పదన్నారు. భాషను గౌరవిస్తే తల్లిని గౌరవించినట్లేనని భాషలను పరిరక్షించుకోవాలని సంస్కృతి,



సాంప్రదాయాలను కాపాడుకోవడానికి మాతృభాషలోనే మాట్లాడుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య రవికుమార్ మాట్లాడుతూ నేడు మనమందరము అంతర్జాతీయ మాతృభాషల రజితోత్సవ సంబరాలను చేసుకుంటున్నామని తెలిపారు.ప్రపంచీకరణ నేపథ్యంలో కొన్ని భాషలు అంతరించిపోతున్నాయని మాతృభాష జీవనంలో భాగమని, భాష యొక్క గొప్పతనాన్ని అవగాహన చేసుకోవాలని, మాతృభాషలో కూడా నైపుణ్యాలను అలవర్చుకోవచ్చన్నారు. విద్యార్థులు భాష గొప్పతనాన్ని గుర్తించి అవి అంతరించిపోకుండా భావితరాలకు అందించడానికి భాషను రక్షించుకోవడానికి ప్రతిజ్ఞ చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఉర్దూ పూర్వ విభాగాధిపతి డా. ఉమేరా తస్లీమ్ మాట్లాడుతూ మాతృభాషతోపాటు అన్ని భాషలను సమానంగా గౌరవించుకోవాలని, భాషల ఔన్నత్యాన్ని విద్యార్థులకు వివరించారు.ఆంగ్ల విభాగాధిపతి విజయప్రకాశ్ మాట్లాడుతూ పరభాషలు ఎన్ని నేర్చిన మాతృభాషను గౌరవించాలని, త్రిభాషా సూత్రాన్ని భాషల గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుడు డా. ప్రదీప్ రాజ్, డా. పావని, డా. రమేష్, హరికృష్ణ, మధుసూదన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ బలపరుస్తున్న టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపే లక్ష్యం

**చిగురుమామిడి, (ప్రభాత వార్త**

హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండలంలో ఇందుర్తి, గాగిరెడ్డిపల్లి, సుందరగిరి,బొమ్మనపల్లి, రేకొండ, చిగురుమామిడి గ్రామాల్లో టీచర్ ఓటర్లను భాజపా నాయకులు శుక్రవారం రోజున కలిసి ప్రచారం నిర్వహించారు. హుస్నాబాద్ నియోజకవర్గ టీచర్స్ ఎమ్మెల్సీ ఇంచార్జి మరిపెల్లి అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఈ ప్రచారం కొనసాగింది. ఈ ప్రచారంలో వారి వెంట చిగురుమామిడి మండల టీచర్స్ ఎమ్మెల్సీ ఇంచార్జి అచ్చ రవీందర్, సహ ఇంచార్జిలు పైడిపెల్లి శ్రీనివాస్ కంది శంకర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# గొర్రెలు,మేకల దాన ప్రభుత్వమే సరఫరా చేయాలి కాల్వ సురేష్ యాదవ్

**కరీంనగర్ టౌన్, (ప్రభాతవార్త):**

జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో ఉన్నటువంటి గొర్రెలు, మేకలకు మేతకు సంబంధించి తీవ్ర ఇబ్బందులు ఎదురు అవుతున్నాయని వాటి పోషణ భారంగా మారిందని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం (జీ ఎం పి ఎస్) కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు.మేత వనరులు కోసం దూర ప్రాంతాలకు వలస వెళ్లవలసిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ప్రభుత్వం వారు గొర్రెకాపరుల సమస్యను దృష్టి పెట్టుకొని జీవాలకు సంబంధించిన ధానా ను ఉచితంగా సరఫరా చేయాలని వరి కోతలు ముగిసే వరకు జీవాలకు దాన అందించాలని పశు సంవర్ధక శాఖ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తగు నిర్ణయం తీసుకొని కోరారు. గొర్ల కాపరులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లోని పంటకు పనికి రాని ప్రభుత్వ భూములను గొర్రెలు,మేకల మేతకు సొసైటీ లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో పశువులకు నీటి కొరత ఏర్పడకుండా చూడాలన్నారు. పశు వైద్య శాలల్లో మందులు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే గత రెండు సంవత్సరాలుగా నట్టల నివారణ మందులు ఎందుకు ఇవ్వడం లేదో అధికారులు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బయట నుండి మందులు కొనలేక అనేక గొర్రెలు చనిపోయి గొర్ల కాపరాలు తీవ్ర ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల మేకల పెంపకదారుల సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. భవిష్యత్తులో జరిగే పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.



## గూడూరు హైస్కూల్ లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

శుక్రవారం కమలాపూర్ మండలం గూడూరు జెడ్పి హైస్కూల్ లో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవాన్ని చాలా ఉత్సాహంతో జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ తెలుగు ప్రజలు తమ మాతృభాషను రక్షించడం చాలా ముఖ్యం అని ఆయన పేర్కొన్నారు. కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం చాలా



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగు భాష రాను రాను అంతరించిపోయే ప్రమాదగంటికలు మోగుతున్నాయని, తల్లి భాషను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తెలుగు భాష పండితులు భాష ఉపాధ్యాయులు సాహిత్య వరులు, భాష అభిమానులు భారీ ఎత్తున తెలుగు వెలుగు అనే కార్యక్రమాలు అన్ని పాఠశాలల్లో నిర్వహించుకోవడం ఎంతో అవసరమని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు పాటలు నృత్యం, వ్యాసరచన, ఉపన్యాసం తదితర పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను కూడా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనిల్, సంధ్యారాణి, నరసింహా చారి, కృష్ణ కుమార్ నాయుడు, రామచంద్ర మూర్తి, జయ, లలిత, నాగుల భిక్షపతి, భాస్కర్, మాధురి, పాఠశాల సహాయకులు సిద్ధార్థ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రసన్న హరికృష్ణ విజయం కోసం ప్రచారం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలో బాహుజన్ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ విజయం కోసం ఇంటింటికి ప్రచారం చేపట్టారు. బ్యాలెట్ పేపర్‌పై సీరియల్ నంబర్ 3 గా జాబితా చేయబడిన ప్రసన్న హరికృష్ణకు ప్రాధాన్యత ఇవ్వమని నాయకులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం పరిధిలోని గోపాలపూర్, శనిగరం, మాదన్నపేట, గునిపర్తి గ్రామాల్లో బహుజన బిడ్డ ప్రసన్న హరికృష్ణ గెలుపు కోసం




విస్తృతంగా ప్రచారం కొనసాగింది. గ్రామాల్లో ఇంటి ఇంటికి వెళ్లి ఓటర్లను సమర్థుడైన అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు మద్దతు ఇవ్వమని ఓటర్లను కోరారు. ప్రసన్న హరికృష్ణ అట్టడుగు, నిరుద్యోగ యువతకు స్వరం అని నాయకులు వివరించి చెప్పారు. బ్యాలెట్ పేపర్‌లో సీరియల్ నంబర్ 3 గా జాబితా చేయబడిన ప్రసన్న హరికృష్ణకు ప్రాధాన్యత ఇవ్వమని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కత్తి రమేష్, పీహెచ్ కే. మండల ఇంచార్జి పోరండ్ల తిరుపతి, బిఎస్పి నాయకులు పల్లె ప్రశాంత్, గుండెకారి రవి, గొల్ల రమేష్, ముడిదే కృష్ణ, ఎగ్గడి సతీష్, అశోక్, సత్యం, ఐలయ్య, రమేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. అభ్యర్థి విజయాన్ని నిర్ధారించడానికి నాయకులు గ్రామాల్లో ప్రచారాన్ని తీవ్ర తరం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం బిజెపిని బలపరచండి

**-- బిజెపి టీచర్ ఎమ్మెల్సీ మండల కో ఆర్డినేటర్ తూముల మోహన్ రావు**

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య గెలుపు కోసం జమ్మికుంట మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న టీచర్, గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ కోసం మండల కో ఆర్డినేటర్ తూముల మోహన్ రావు, సహ కోఆర్డినేటర్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు బాగుపడాలంటే, గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన విద్యార్థులకు ఉపాధి జరగాలంటే బిజెపి అభ్యర్థులైనటువంటి మల్కా కొమురయ్య కి, చిన్నిమై అంజి రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తూముల మోహన్ రావు, ఆకుల రాజేందర్, కేతిపల్లి మాధవరెడ్డి, బుర్ర శివయ్య, అయితే లక్ష్మీకాంతం, దాసరి రవీందర్, కొక్కుల కేదారేశ్వర్, కొండ్ల నగేష్, ఎనుముల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



## యూరియా స్టాక్ లేదన్న వదంతులు నమ్మవద్దు

**-- జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్**

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

యూరియా సరిపడా స్టాకు లేదన్న వదంతులు రైతులు నమ్మవద్దని జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి ఎండి. ఖాదర్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. యాసంగి పంట సాగు కోసం అవసరమైన యూరియా మండలానికి అందజేయటం జరుగుతున్నదని, యూరియా స్టాక్ లేదన్న వదంతులను నమ్మి రైతు సోదరులు ఆందోళన చెందవద్దని అన్నారు. జమ్మికుంట మండలంలోని మూడు సహకార సంఘాలలో సరి పడ యూరియా నిలవలను ఉంచడం జరుగుతున్నదని, ప్రస్తుతం 30 టన్నుల యూరియా సహకార సంఘాలలో ఉన్నదని వివరించారు. రేపటి వరకు అదనంగా 100 టన్నుల యూరియాను అందుబాటులో ఉంచడం జరుగుతున్నదని, దశల వారిగా రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా యూరియా అందజేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు భయాందోళనలు గురై అవసరానికి మించి కొనడానికి ప్రయత్నించవద్దని రైతు సోదరులను ఈ సందర్భంగా కోరారు.

## సిసిఐ పత్తి కొనుగోళ్లను పరిశీలించిన మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం సిసిఐ పత్తి కొనుగోళ్ళు పునః ప్రారంభం అయినందున జమ్మికుంట పరిధిలో ఉన్న సిసిఐ



కి కేటాయించబడిన సీతారామ కాటన్ ఇండస్ట్రీస్, సరిత కాటన్ ఇండస్ట్రీస్, రాజశ్రీ కాటన్ ఇండస్ట్రీస్ మూడు జిన్నింగ్ మిల్లులను జమ్మికుంట మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం కొనుగోళ్ళను పరిశీలించారు. అనంతరం వారు రైతులతో మాట్లాడుతూ మీరు పండించిన పత్తిని ఆరబెట్టి, శుభ్రపరిచిన పత్తిని తీసుకవస్తే సిసిఐ కొనుగోలు చేస్తారని, నీళ్ల చల్లిన పత్తిని సిసిఐ వారు కొనుగోలు చేయరని రైతు సోదరులు గమనించి తడి పత్తిని తీసుకరాకుండా మంచి పత్తిని తీసుకవచ్చి ప్రభుత్వం మద్దతు ధరలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్. మల్లేశం, సిసిఐ సెంటర్ ఇంచార్జి పేరం చంద్రశేఖర్, ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా, మార్కెట్ సిబ్బంది, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## ట్విన్నింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా నీట్ వరంగల్‌ను సందర్శించిన మోడల్ స్కూల్ విద్యార్థులు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

ట్విన్నింగ్ కార్యక్రమంలో భాగంగా కమలాపూర్ మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు శుక్రవారం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటి) వరంగల్ ను సందర్శించారు. ఈ యాత్ర సైన్స్ అండ్ టెక్నాలజీపై విద్యార్థుల అవగాహనను పెంచడం. ఎన్ఐటి వరంగల్ వద్ద ఉన్న అధ్యాపక బృందం విద్యార్థులకు వివిధ పరిశోధన ప్రాజెక్టులను వివరించారు. వారిని ప్రయోగశాలల పర్యటనకు తీసుకువెళ్లారు. అదనంగా విద్యార్థులు జూ పార్క్, సైన్స్ సెంటర్, భద్రకాళి ఆలయాన్ని సందర్శించారు. ప్రిన్సిపాల్ జి. అనిత విద్యార్థుల భవిష్యత్తును రూపొందించడంలో ఇటువంటి క్షేత్ర పర్యటనల యొక్క ప్రాముఖ్యతను వివరించి చెప్పారు. ఈ అనుభవాలు విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తున్నాయని ఆమె పేర్కొంది. ఈ పర్యటనలో కమలాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

# హుజూరాబాద్ వార్త

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని గెలిపించాలి

**-- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:**

రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ని గెలిపించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కోరారు. శుక్రవారం హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, జమ్మికుంట పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో హుజూరాబాద్ పట్టణ, మండల కో - ఆర్డినేటర్ల సమీక్ష సమావేశం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుజూరాబాద్ నియోజకవర్గం



సత్తా చాటాలని కో - ఆర్డినేటర్ లను కోరారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని పట్టభద్రుల ఇంటికి వెళ్లి ఓటరును నేరుగా కలవాలని సూచించారు. ప్రతి కార్యకర్త కష్టపడితేనే విజయం సాధిస్తామని తెలిపారు. పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అది ఓటర్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. హుజూరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి. ప్రణవ్ బాబు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం కార్యకర్త కృషి చేసి హుజూరాబాద్ సత్తా చాటాలని అన్నారు. జిల్లాలోనే మన ప్రాంతం ఎక్కువ మెజారిటీ తేవాలని, ఆ రీతిలో కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరు కిరణ్ కుమార్, మేకల తిరుపతి, స్వామి రెడ్డి, కొలిపాక శంకర్, కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి, కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్, గూడెపు సారంగపాణి, మొలుగూరి సదయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం, చెన్నవేన రమేష్, నాయకులు మ్యాకమల్ల అశోక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కవి గోస్కుల రమేష్ కు ఘన సన్మానం

**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజూరాబాద్ పట్టణానికి చెందిన కవి, కైతికాల సృష్టికర్త గోస్కుల రమేష్ ను మాతృభాషా దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా సన్మానించారు. శుక్రవారం హన్మకొండలోని పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవం, కవితారచన వర్క్ షాప్ జరిగింది. ఈ సందర్భంగా పలువురు కవులు తెలుగు కవిత ల గురించి వివరించారు. తెలుగు భాష మధురమైనదని, తమ భావాలలోని సృజనాత్మకతను వెలికి తీయాలని అన్నారు. ఈ సందర్భంగా కైతికాల సృష్టికర్త గోస్కుల రమేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సుహాసిని, తెలుగు విభాగాధిపతి ఎస్. మధు, తెలుగు విభాగ అధ్యాపకులు మధు, లక్ష్మీకాంతం, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా. సురేష్ బాబు, అకడామిక్ కో ఆర్డినేటర్ డా. ఎం. అరుణ, అధ్యాపకులు డా. లక్ష్మీకాంతం, రామ రత్నమాల, డా. సునీత, మమత, రాజేశ్వరి, డా. సామ్యూల్, ప్రవీణ్ కుమార్, డా. సారంగపాణి, ప్రశాంతి, సుజాత, సువర్ణ, ఉదయ శ్రీ, రాజిరెడ్డి, రాం రెడ్డి, రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే లక్ష్యం

**రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తా**
**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు**

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం చీమలపేట గ్రామ శివారులోని డి 86 మెయిన్ కెనాల్ కు చెందిన 10ఎల్ కాల్వకు సంబంధించిన 1ఎల్ ఉప కాలువ ద్వారా నీరు సక్రమంగా అందడం లేదని పలువురు రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.దీంతో తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే విజయ రమణారావు శుక్రవారం రోజున సంబంధిత అధికారులను పిలిపించి 1ఎల్ ఉపకాల్వను సందర్శించి కాల్వ పరిస్థితిని పరిశీలించారు.ఈ ఉప కాలువ ద్వారా చీమల పేట నుండి ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామ రైతులకు సక్రమంగా సాగునీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఎస్సారెస్పీ అధికారులకు సూచించారు.కాల్వ లీకేజీ లకు తక్షణమే మరమ్మత్తులు చేయించాలని అధికారులను కోరిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామ రాజేశ్వర్ రెడ్డి,సంతోష్ రావు,పర్శరాములు, తొంటి మధుకర్,తొంటి బుచ్చయ్య, సమ్మయ్య, అశోక్,చీమలపేట,ధూళికట్ట రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఎమ్మెల్యేకు వినూత్నంగా కృతజ్ఞతలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం ఎమ్మెల్యేగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గెలిచాక మొదటి సంవత్సరంలోనే ఇచ్చిన మాటకు కట్టుబడి 26వ డివిజన్‌లోని లక్ష్మిగణపతి నగర్ కాలనీలో సుమారు 2 కోట్లతో పనులు చేపట్టి 70శాతం అభివృద్ధి పనులను పూర్తి చేయించడం పట్ల మాజీ కార్పొరేటర్, 45వ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ఉమాదేవి సాంబమూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం వినూత్నంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమాదేవి సాంబమూర్తి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ దేశంలోనే అభివృద్ధి నెంబర్ వన్‌గా నిలిస్తే, ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ నాయకత్వంలో రామగుండం రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తుందని అన్నారు. కొందరు అభివృద్ధిని జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. అలాంటి వారికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గుంపుల తిరుపతి, కాలనీ అధ్యక్షులు గోలి సతీష్, ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లంబు సత్య నారాయణ రెడ్డి, చింతల రాజిరెడ్డి, రఘుపతి, లక్ష్మణ్, సాంబమూర్తి, ఐలయ్య, రమేష్, వెంకటేశ్వర్లు, నాగేశ్వర్ రావు, సాగర్,



సమ్మయ్య గౌడ్, ప్రశాంతి, లక్ష్మి, పుష్ప, చిత్రసుధా, విజయలక్ష్మి, నిర్మలలహరిక, వేదలక్ష్మి, శ్రావణి, పాతపెల్లి రవి, పడాలశంకర్, పాతపల్లి రాయమల్లు, తోకల మధుసూదనరెడ్డి, కైలాసం, కొమురయ్య, జనార్ధన్ , శ్రీధర్, రజినీకాంత్, రాజయ్య తదితరులున్నారు.

# సమస్యలపై డివైజిఎంకు వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డివైజిఎం ముప్పిడి రవీందర్‌కు తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్టు స్టాఫ్ నర్స్, ఆయా ల్యాబ్, ఎక్స్ రే, వివిధ విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సరైన సమయానికి కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. అంతేగాకుండా కార్మికులకు రావాల్సిన ఏ ఒక్క హక్కును అమలు చేయడం లేదనిరు, ఆరు నెలలకు ఒకసారి ఇచ్చే యూనిఫారం ఇవ్వడం లేదని తెలిపారు. 8వ తేదీ లోపు వేతనాలు ఇవ్వాలని, ఒకటి, రెండవ తారీఖు లోపు వారికి, పేమెంట్ స్లిప్పులు ఇవ్వాలని, సిఎంపిఎఫ్ బుక్కులు అందజేయాలని, ఇల్లు లేని కార్మిక కుటుంబాలకు సింగరేణి క్వార్టర్ కేటాయించాలని, పండగలకు పిహెచ్‌డి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 11ఎ గని పరిధిలో జెఎంఎస్ కంపెనీలో పని చేస్తున్న కాంట్రాక్టు సెక్యూరిటీ కార్మికులకు కాంట్రాక్టర్ జీవో ప్రకారం వేతనాలు ఇవ్వడం లేదని, బెదిరింపులకు గురి చేస్తున్నారని, ఉద్యోగం నుంచి తొలగిస్తామని భయాందోళనకు గురి చేస్తున్నారని, సింగరేణిలో పని చేస్తున్న సెక్యూరిటీ గార్డులందరికీ ఒకే విధమైన సర్క్యూలర్‌తో వేతనాలు ఇస్తున్న జెఎంఎస్ కంపెనీ మాత్రం అమలు చేయడం లేదని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## సింగరేణి ఆర్జీ 2 జిఎంకు ఎఐటియుసి వినతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియా జయశంకర్ నగర్‌లో ఉన్న పోచమ్మ గుడి శిథిలావస్థకు చేరుకోగా, గుడి పునర్నిర్మాణంకు అనుమతులు ఇవ్వాలని కోరుతూ జిఎంకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) నాయకులు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. స్థానిక ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను తీర్చేందుకు గుడి పునర్నిర్మాణంకు అనుమతి ఇవ్వాలని ఈ వినతి ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సహాయ కార్యదర్శి శ్యాంసన్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ అన్నారావు, బ్రాంచ్ సహాయ కార్యదర్శి గంధం సాంబ శివరావు, బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆవుల రవికుమార్, నాయకులు మహేందర్, సాంబశివరావు, రాజ్ కుమార్, ఆంజనేయులు తదితరులున్నారు.

## క్యాంటీన్‌లో జిఎం తనిఖీ

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె ఓసిపి 5 క్యాంటీన్‌ను జిఎం డి.లలిత్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉద్యోగులకు అందిస్తున్న భోజనాలు, అల్పాహారాన్ని రుచి చూసి పరిశీలించారు. అనంతరం నాణ్యతను పరిశీలించారు. ఆయన వెంట ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, సీనియర్ సర్వే అధికారి దీటి చంద్రమోళి, వెల్ఫేర్ ఆఫీసర్ ఫిరోజ్, గుర్తింపు సంఘం నాయకులు అరెల్లి పోశం, మహేష్, ప్రభు దాస్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగులకు క్వార్టర్ కౌన్సెలింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1లో అన్ని గనులు, డిపార్ట్ మెంట్‌లలో వివిధ క్యాటగిరిలలో విధులు నిర్వహిస్తున్న ఎన్‌సిడబ్ల్యూఎ క్యాటగిరి 1 నుంచి 6 వరకు గల ఉద్యోగులకు శుక్రవారం స్థానిక ఆర్‌సిఓఎ క్లబ్‌లో క్వార్టర్ అలాట్ మెంట్ కమిటీ ఆధ్వర్యంలో ఈ కౌన్సెలింగ్ చేపట్టారు. ముఖ్య అతిథిగా ఆర్జీ 1 ఎస్ఓటూ జిఎం గోపాల్ సింగ్ హాజరై కౌన్సెలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్‌లో గాంధీనగర్, శారదానగర్, మిలీనియం, పవర్ హౌజ్ కాలనీ, విఠల్ నగర్, తిలక్ నగర్, బస్టాండ్ కాలనీలలోని డి, టి 2, ఎంబి, ఎస్‌టి 2 టైప్ క్వార్టర్‌లకు కౌన్సెలింగ్ చేపట్టారు. మొత్తం 348 క్వార్టర్‌లకు గాను 223 మంది అప్లై చేసుకున్నారు. క్వార్టర్‌లను అర్హత, క్యాటగిరి, పదవిని బట్టి క్వార్టర్‌లను కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోషం, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, సీనియర్ పర్సనల్ అధికారి హనుమంత రావు, సంక్షేమాధికారులు ఇక్బాల్ షరీఫ్, రవీందర్, క్వార్టర్ సెక్షన్ సిబ్బంది శ్రీనివాస్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## సాంప్రదాయాల ఆవశ్యకత విద్యార్థులకు తెలపాలి

-శ్రీవాణి లో ట్రెడిషనల్ డే సెలబ్రేషన్

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



సాంప్రదాయాల ఆవశ్యకత విద్యార్థులకు తెలపాలని శ్రీవాణి డిగ్రీ పీజీ కళాశాల కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక్ అన్నారు. శుక్రవారం కళాశాల ఆవరణలో జరిగిన ట్రెడిషనల్ డే సెలబ్రేషన్ ను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు అన్ని అంశాలపై అవగాహన కల్పించడానికి మన దేశంలోని వివిధ రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయాలు విద్యార్థులకు తెలియపరచడానికి కళాశాలలో ట్రెడిషనల్ డే సెలబ్రేట్ చేయడం జరిగిందన్నారు. . కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ట్రెడిషనల్ డే లో భాగంగా వివిధ రాష్ట్రాల వేషధారణతో పాటు వివిధ రాష్ట్రాల వంటకాలను వివిధ సంస్కృతులను తెలియజేసే పోస్టర్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎఐసిసి ముఖ్య నేతలను కలిసిన జనక్

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఎఐసిసి ముఖ్య నేతలు, ఎఐసిసి జనరల్ సెక్రటరీలు ఎంపీ కెసి వేణుగోపాల్, జమ్మూ కాశ్మీర్ సిఎల్‌పి గులాం మహమ్మద్ మీర్, దీపా దాస్ మున్షిలను ఢల్లీలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కలిశారు. ఈ సందర్భంగా వారితో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, స్థానిక సంస్థల ఎన్నికలు, దేశ వ్యాప్తంగా ఉన్న బొగ్గు గని కార్మికుల సమస్యలపై చర్చించారు. ఆయన వెంట ఇతర కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు

## స్కూల్ బ్యాగుల అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం కార్పొరేషన్ 10వ డివిజన్ రాంనగర్‌లో నివాసం ఉంటున్న తిరుపతి కృష్ణ ఆర్థిక ఇబ్బందులతో వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తుండగా, పిల్లలు చదువుకునే పుస్తకాలు తీసుకెళ్లడానికి స్కూల్ బ్యాగ్ లేకపోవడంతో వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్‌ను సంప్రదించారు. దీంతో సంస్థ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వేముల రమేష్ సహకారంతో ఇద్దరు పిల్లలకు స్కూల్ బ్యాగ్‌లను చిన్నారి సహస్ర చేతుల మీదుగా లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ శుక్రవారం అందజేశారు. తిరుపతి కృష్ణ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటూ సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులు ఉల్లంగుల రమేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళల సమస్యల పరిష్కార వేదిక శుక్రవారం సభ

### జిల్లా సంక్షేమ అధికారి సబిత

చొప్పదండి ప్రభాతవార్త,

మహిళా సమస్యలన్నింటికీ శుక్రవారం సభ ఒక పరిష్కార వేదికగా నిలుస్తుందని జిల్లా సంక్షేమాధికారి సబితా అన్నారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలో శుక్రవారం సభ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా సంక్షేమాదికారి మాట్లాడుతూ మహిళల తమ సమస్యలు ఏవైనా శుక్రవారం సభలో విన్నవించుకోవచ్చని సభానంతరం దరఖాస్తుల స్వీకరిస్తామని తెలిపారు ప్రతి మహిళా గర్భిణీ బాలింత శుక్రవారం సభకు తప్పక హాజరు కావాలని సూచించారు సభలో పలు విషయాలు చర్చించుకోవడం ద్వారా మహిళల్లో మానసిక ఉత్తేజం కలుగుతుందని అన్నారు అంగన్వాడీ సిబ్బంది , హెల్త్ సిబ్బందిఅన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఈ శుక్రవారము సభకు హాజరు అవుతారు, దీని వల్ల ఏవైనా సమస్యలు ఉంటే అప్పటికప్పుడే పరిష్కారం లభిస్తుందని అన్నారు, ఆరోగ్య మహిళా కార్యక్రమంలో జిల్లాలో మహిళలందరికీ సుమారు 50 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని వీటిని ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ పరీక్ష అందుబాటులో ఉంటుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రాథమిక విద్యతో పాటు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పిల్లలు సృజనాత్మకతను పెంపొందించే ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, జిల్లా వైద్యాధికారి వెంకట రమణ, ఎంపీడీవో వేణు గోపాల్ రావు, అడిషనల్ డి ఎం హెచ్ ఓ సనా, సీడీపీవో కస్తూరి, ఏసీడీపీఓ నర్సింగా రాణి, ఎంపీ ఓ రాజు గోపాల్ రెడ్డి, సెక్రటరీ మాచర్ల విజయ లక్ష్మి, వైద్యాధికారి అరుణా , ఐసిడిఎస్ సూపర్వైజర్ శశి కుమారి, రేణుకా, పోషణ అభియాన్ సిబ్బంది నాగరాజు, రోమిల్ల, శ్రీధర్, సఖి లక్ష్మి, డిసిపిఓ పర్వీన్, చైల్డ్ లైన్ సంపత్, శ్రీలత గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు అంగన్వాడి టీచర్ మరియు ఆశా, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

### వరంగల్ పీఠాధిపతి ఉడుముల బాల




**చొప్పదండి ప్రభాతవార్త,** విద్యార్థులు నిర్ణీత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు కొనసాగాలని వరంగల్ పీఠాధిపతి బిషప్ఉడుముల బాల అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మదర్ తెరిసా పాఠశాలలో కరస్పాండెంట్ ఫాదర్ నాగోతు వినోద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు విద్యార్థులు క్షేత్రస్థాయి నుండి ఉపాధ్యాయులు చెప్పిన విషయాలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుంటే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని అన్నారు తమ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యాసంస్థలలో విద్యార్థులకు నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నామని అన్నారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఫాదర్ నాగోతు వినోద్ కుమార్ ఉపాధ్యాయ బృందము పీఠాధిపతి కి ఘనంగా స్వాగతం పలికారు అనంతరం పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆహ్వానించారు ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు సూపర్ లను ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర ప్రభాతవార్త, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఉన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరు నరేందర్ రెడ్డి కి మద్దతుగా ప్రచారం నిర్వహించి మాట్లాడారు గత 30 ఏళ్లుగా విద్యరంగంలో సేవలు చేస్తున్న నరేందర్ రెడ్డి కి పట్టభద్రులు, నిరుద్యోగుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉందన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టపద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత శ్రీనివాస్ రెడ్డి , కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, మంత్రి మహేందర్, పడితపల్లి కిషన్, కొల ప్రభాకర్, చందు, చిప్ప చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల పట్ల బిజెపి సన్నాహక సమావేశం

**బోయినిపల్లి, ప్రభాత వార్త:** కరీంనగర్ – ఆదిలాబాద్ – నిజామాబాద్ – మెదక్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ అధ్వర్యంలో మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ అధ్యక్షతన ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా చొప్పదండి ప్రభారీ (పట్టభద్రులు) వైధ రామానుజం, టీచర్ ప్రభారీ రవి ప్రకాశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన ఉన్న పట్టభద్రులను కలిసి అంజిరెడ్డి కి, ఉపాధ్యాయులతో మల్క కొమురయ్య గెలుపుకై ఓటు వేసేలా ప్రణాళికలను రచించాలని బూత్ ప్రభారీలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమలో బూత్ ఇంచార్జీలు గుడి రవిందర్ రెడ్డి, బొంగాని అశోక్ గౌడ్, పాలోజు రాజేంద్ర ప్రసాద్, ఉదారి నర్సింహా చారి, బూత్ ప్రభారీలు గంగాధర్ చారి, గంగాధర్ గౌడ్, అమిరిసెట్టి గంగయ్య, వేణు, స్వామి కుమార్, రాజేశ్, రమేశ్, సారంపల్లి రాజు, జంగం లక్ష్మణ్, బాలయ్య, పర్సయ్య, స్వదేశ్, శ్రీనివాస్ రెడ్డి, రాజు, హన్మంత రెడ్డి, రజినీకాంత్, సాయికుమార్, అనిల్, నవీన్, వెంకటేశం, శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల కోసం అందుబాటులోకి యూరియా

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:** హుజురాబాద్ డివిజన్ లోని వివిధ మండలాల రైతులు అవసరాల కోసం అందుబాటులోకి యూరియా వచ్చిందని, యూరియా లేదన్న విషయంపై వస్తున్న వదంతులను రైతులు నమ్మవద్దని హుజురాబాద్ వ్యవసాయ సహాయ సంచాలకులు గుండా సునీత అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ హుజురాబాద్ డివిజన్ లోని రైతులు తమ అవసరాల కోసం యూరియా దొరకడం లేదన్న ప్రచారం జరిగిందని, దీని నివారించడం కోసం ప్రభుత్వం రేపటిలోగా 167 మెట్రిక్ టన్నుల యూరియాను పంపిస్తుందని అన్నారు. కాగా ఇప్పటి వరకు 2600 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందన్నారు. మిగిలిన 400 మెట్రిక్ టన్నుల యూరియా మార్చి 20 లోగా అందుబాటులోకి వస్తుందని అన్నారు. యూరియా దొరకడం లేదని ప్రచారం జరిగిన నేపథ్యంలో రైతులు ఆందోళన చెంది అవసరం కంటే ఎక్కువ యూరియాను కొనుగోలు చేయడం వద్దని అన్నారు. శనివారం నుండి డివిజన్ లోని సింగిల్ విండోల వద్ద, ఆగ్రోస్ విక్రయ కేంద్రాల వద్ద యూరియా లభిస్తుందని అన్నారు. రైతులు తమ పరిధిలోని సహకార సంఘాల ద్వారా యూరియాను కొనుగోలు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. రైతులు యూరియాను వ్యవసాయ అధికారులు సిఫారసు చేసిన మోతాదు వరకు మాత్రమే వాడాలని, అధిక మోతాదులో వాడినట్లైతే పంటపై చీడపీడలు బెడద ఎక్కువగా వుంటుందని అన్నారు.

చొప్పదండి వార్త



## ఆర్నకొండలో ఎమ్మెల్సీ ప్రచారం

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆల్ ఫోర్స్ అధినేత ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని ప్రచారాన్ని నిర్వహించారు ఈ మేరకుచొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గడమల్ల గంగారం ఆధ్వర్యంలో ఆర్నకొండ గ్రామంలో పట్టభద్రుల వద్దకు వెళ్లి మొదటి ప్రాధాన్యత ఓటు ఉట్కూరి నరేందర్ రెడ్డి గారికి వేసి గెలిపించాలని కోరారు. పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి పోలింగ్ స్లిప్పులు అందజేశారు ఈ కార్యక్రమంలో మచ్చ రమేష్. చిలుముల స్వప్న. గడ్డం తిరుపతిరెడ్డి . సోమిడి శ్రీనివాస్. ఎల్లల సంతోష్ రెడ్డి. దొంత శ్రీధర్. గర్శకుర్తి సునీత. పిట్ట పరశురాం. బూస అజయ్. తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది సేవలు ప్రశంసనీయం

### జిల్లా వైద్యాధికారి వెంకటరమణ

**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలు ప్రశంసనీయమని జిల్లా వైద్య అధికారి వెంకటరమణ అన్నారు ఈ వేంరకువ పట్టణంలోని పట్టణంలోని ఆసు పత్రిని ఆయన శుక్రవారం సందర్శించారు ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్న రోగులతో వైద్యులు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు సేవలు అందు తున్నాయని తెలపడంతో ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు సహజ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధి కారి డాక్టర్ కీర్తన డాక్టర్ సన సిహెచ్ఓ వెంకటస్వామి సూపర్వైజర్ జి శ్రీదేవ ఫార్మసిస్ట్ హేమలత ఓఎస్ శ్రీనివాస్ పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి పని చేయాలి

### -- ఎమ్మెల్యే సత్యం

**బోయినిపల్లి, ప్రభాత వార్త:** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి పని చేయాలని ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం కోరారు. శుక్రవారం బోయినిపల్లి మండల కేంద్రంలో ఉమ్మడి నిజామాబాద్ – మెదక్ – ఆదిలాబాద్ – కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కొరకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి వారికి దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి కే మా మద్దతని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సర కాలంలో 55 వేల ఉద్యోగాల భర్తీ చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని అన్నారు. బోయినిపల్లి మండలంలో అధిక ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థికి వేపించి మెజారిటీ తీసుకురావాలని పిలుపు నిచ్చారు. కష్టపడి పనిచేసిన ప్రతి కాంగ్రెస్ సైనికునికి రాబోయే స్థానిక ఎన్నికల్లో గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కూస రవీందర్, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సెస్ డైరెక్టర్ కొట్టేపెల్లి సుధాకర్, ఏనుగుల కనకయ్య, లేగల దేవయ్య, ముదిగంటి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యలపై ప్రశ్నించే బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

**- వేములవాడ అర్బన్ బిజెపి అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ అర్బన్ మండలంలోని నందికమాన్ చౌరస్తా వద్ద వేములవాడ అర్బన్ మండల బిజెపి అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ కొమురయ్య కు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు, నిరుద్యోగుల సమస్యల పై గొంతు విప్పి ప్రశ్నించే అభ్యర్థులు బిజెపి అభ్యర్థులు మాత్రమేనని, ఈ ఎన్నికలలో బిజెపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓట్లు వేయాలని కోరారు. ఈ ప్రచారంలో నాయకులు లింగపల్లి శంకర్, గోనె భాస్కర్, ఎరుగోక్కుల రమేష్, గుండెకర్ల లక్ష్మణ్, చంద్రగిరి ప్రశాంత్,



నర్సింగోజు శంకర్, చల్ల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు




# వర్క్ వీసా పై ఖతర్ కి పంపిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేసిన వ్యక్తి రిమాండ్

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



షాత్రాజుపల్లికి చెందినటువంటి పొన్నాల కనుకయ్య మరియు మొగిలి రామస్వామి అను వ్యక్తులను ఖతార్ దేశానికి వర్క్ వీసా మీద పంపిస్తానని హుమాయున్ నగర్ హైదరాబాద్ కి చెందిన షేక్ షాజహాన్ బేగం షేక్ ఫాతిమా అనునామె మాయ మాటలు చెప్పి వారిని నమ్మించి ఒక్కొక్కరివద్ద వద్ద ఒక్కి 1,15,000/ రూపాయలు తీసుకుని వారిని వర్క్ వీసా పై పంపించకుండా మరియు వారి డబ్బులు కూడా తిరిగి ఇవ్వకుండా మోసం చేస్నిది. ఈమె ఇలాగే వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో, కరీంనగర్ జిల్లాకు చెందిన వారిని మరి కొంతమందిని కూడా ఇలాగే మోసం చేసిందని తెలిసింది. బాధితుల నుండి ఫిర్యాదు తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. ఇంకా ఎవరైనా ఈమె ద్వారా మోసపోయినటువంటి బాధితులు ఉంటే వేములవాడ టౌన్ పోలీస్ వారిని సంప్రదించ గలరని వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ బి వీరప్రసాద్ తెలిపారు.

## చదువుతోపాటు క్రీడలు అవసరం

కొనరావుపేట, ప్రభాతవార్త.



విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమని నిజామాబాద్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎండి.షబద్దీన్ అన్నారు. కొనరావుపేట మండలంలోని నిజామాబాద్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఈ నెల 18, 19న జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ లో తమ సత్తా చాటారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్శిటీలో జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ లో అండర్ 16 విభాగం లాంగ్ జంప్‌లో రిషిత్, అండర్ 14 విభాగం ట్రయత్‌లాన్‌లో విక్కీ, హర్షలు పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి.షబద్దీన్, వ్యాయామ ఉపాధ్యాయులు అజయ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## విదేశాలకు పంపుతానని డబ్బు తీసుకొని మోసం చేసిన వ్యక్తి రిమాండ్

వేములవాడ, ప్రభాతవార్త.

వర్క్ వీసాపై ఖతార్‌కు పంపుతానని డబ్బులు తీసుకొని మోసం చేసిన వ్యక్తిని రిమాండ్‌కు పంపినట్లు వేములవాడ టౌన్ ఇన్‌స్పెక్టర్ బి.వీరప్రసాద్ తెలిపారు. షాత్రాజుపల్లికి చెందిన పొన్నాల కనకయ్య, మొగిలి రామస్వామి అనే వ్యక్తులను ఖతార్ దేశానికి వర్క్ వీసాపై పంపిస్తానని హైదరాబాద్ హుమాయున్ నగర్‌కు చెందిన షేక్ షాజహాన్ బేగం మాయ మాటలు చెప్పి వారిని నమ్మించి ఒక్కొక్కరి వద్ద నుంచి రూ.1.15లక్షల తీసుకుందని, వారిని వర్క్ వీసాపై పంపించకుండా, వారికి డబ్బులు కూడా తిరిగి ఇవ్వకుండా మోసం చేసిందని, ఈమె ఇదే విధంగా కరీంనగర్ జిల్లాకు చెందిన వారిని కొంత మందిని మోసం చేసిందని, బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులతో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఎవరైనా షేక్ షాజహాన్ బేగం ద్వారా మోసపోయిన బాధితులు ఉంటే వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

### ఎస్ ఎస్ సి లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

కొత్తగూడ, ఫిబ్రవరి 21, ప్రభాత వార్త

పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి ఏ రవీందర్ రెడ్డి కోరారు. ఆయన శుక్రవారం గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాల ను సందర్శించి పదో తరగతి విద్యార్థులు రాస్తున్న గ్రాండ్ టెస్టును పరిశీలించారు. టెస్టుకు ఒక్కరు కూడా మిస్ కాకుండా విద్యార్థులు అందరూ హాజరుకావడాన్ని ఆయన అభినందించారు.

## దేశ భాషలందు తెలుగు లెస్సా

చందుర్తి,ఫిబ్రవరి ప్రభాతవార్త 21 :



దేశభాషలందు తెలుగు లెస్సా అని ప్రధానోపాధ్యాయులు జలంధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం చందుర్తి మండలంలోని నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ భాషల్లోనే తెలుగు భాష ఒక విశిష్టమైన స్థానాన్ని కలిగి ఉందన్నారు. మాతృభాషను ప్రేమిస్తూ ఇతర భాషలను గౌరవించి అభివృద్ధి పథంలో నడవాలని సూచించారు. ఈ సందర్భంగా చిన్నారులకు మాతృభాష విశిష్టత ను వివరిస్తూ,అమ్మ భాష అమృతం లాంటిదని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుండే మాతృభాషపై గౌరవం పెంచుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, శ్రీధర్,రాజు,రమేష్ విద్యార్థులు పాల్గున్నారు.

## ప్రభుత్వ విప్‌ను కలిసిన నవీన్

చందుర్తి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:



వేములవాడ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా అధికారిక ధృవీకరణ పత్రం అందుకున్న న్యాత నవీన్ నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు, శుక్రవారం స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను న్యాత నవీన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాత నవీన్ ను ఆది శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో తీసుకోవలసిన నియమ నిబంధనలను తుచా తప్పకుండా పాటించాలని ప్రభుత్వ విప్ సూచించారు. అనంతరం న్యాత నవీన్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన శాయశక్తుల కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రస్తుతం జరిగేటటువంటి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో యువత కాంగ్రెస్ పార్టీ బలపరిచినటువంటి నరేందర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించి తమ సత్తా చాటాలని యువతకు పిలుపునిచ్చారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నరేందర్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మద్దతుగా వేములవాడ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్లను కలిసి కాంగ్రెస్ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. అలాగే ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ గురించి వివరిస్తూ ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని గ్రాడ్యుయేట్ లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామల్ల రాజు, చిట్టినేని హరిచరణ్, మేడుదుల శ్రీను, మల్యాల గణేష్, సామల్ల రేఖబ్, గుగులోత్ మహేష్, రోమల ప్రశాంత్, సామల్ల రజనీకాంత్, రోమల్ల ప్రశాంత్, నాయకులు పాల్గొన్నారు

## స్వయం ఉపాధికి బీజేపీ ప్రభుత్వం ప్రోత్సాహకం

**-బీజేపీ నాయకులు ప్రతాప రామకృష్ణ**

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలోని మొదటి బైపాస్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీ లక్ష్మీనరసింహ లెమన్ సప్లయర్స్ వ్యాపార సముదాయాన్ని బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతివృత్తులు, కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టి ప్రోత్సాహకాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా స్వయం ఉపాధిని కల్పించుకునేందుకు అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. విశ్వకర్మ యువజన ద్వారా లబ్ధి పొంది, లెమన్ సప్లయర్స్ వ్యాపార సముదాయాన్ని నెలకొల్పడం శుభసూచికమన్నారు. ఈ సందర్భంగా నిర్వాకుడు గొంటి లక్ష్మణ్ ను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారుడు గొంటి లక్ష్మణ్ చన్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి, కేంద్రమంత్రి బండి సంజయ్, బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్, కోల కృష్ణ స్వామి నాయకులు రెగుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# కాలుష్య రహిత భారత్ కోసం కీలక ఖనిజాల ఉత్పత్తి అత్యవసరం

**సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్**

రామగిరి ప్రభాతవార్త:



బ్యాటరీ వాహనాలు,సోలార్ విద్యుత్తు వినియోగం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో లిథియం, కోబాల్ట్, నికెల్ వంటి కీలక ఖనిజాలకు అనూహ్య డిమాండ్ ఏర్పడుతోందని, ఈ విషయంలో భారత్ స్వయంసమృద్ధి సాధించడానికి ప్రభుత్వరంగ సంస్థలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ లో శుక్రవారం కీలక ఖనిజాలపై క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2070 నాటికి భారత్ ను కర్బన ఉద్గార రహిత నెట్ జీరో దేశంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని,ఇది నెరవేరాలంటే దేశీయ ఖనిజ పరిశ్రమల వారు క్రిటికల్ మినరల్స్ (కీలక ఖనిజాల) ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కీలక ఖనిజాల పై పరిశోధన, అన్వేషణ, ఉత్పత్తి వంటి విషయాలలో ప్రభుత్వ సంస్థల మధ్య సమన్వయం, సహకారం ఎంతో అవసరం అన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగం, సాంప్రదాయేతర ఇంధన వనరుల రంగం, విద్యుత్ వాహనాలు, రక్షణ రంగాల్లో కీలక ఖనిజాల వినియోగం ఎంతో ఎక్కువగా ఉందని, ప్రస్తుతం ఈ ఖనిజాలను విదేశాలనుంచే ఎక్కువ శాతం దిగుమతి చేసుకుంటున్నామన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వారు 30 రకాల కీలక ఖనిజాల జాబితాని విడుదల చేశారని, వీటిని దేశీయంగా ఉత్పత్తి చేయడం కోసం, తద్వారా స్వయం సమృద్ధి సాధనకు పరిశ్రమలు కృషి చేయాలని పిలుపునిచ్చారని గుర్తుచేశారు. కనుక పెద్ద ఎత్తున పెరుగుతున్న డిమాండ్ కు తగ్గట్టుగా కీలక ఖనిజాలను దేశీయంగా ఉత్పత్తి చేయటం ఎంతో అవసరమని,ఈ సవాలను ఒక అవకాశంగా దేశీయ పరిశ్రమలు తీసుకోవలసి ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ కూడా కీలక ఖనిజ పరిశ్రమ రంగంలోనికి అడుగుపెట్టడానికి సంసిద్ధమయిందని పేర్కొన్నారు. సింగరేణి ఇప్పటికే ఈ విషయంలో ముందడుగు వేసి, జనవరి మొదటి వారంలో ఐఐటి హైదరాబాద్ వారితో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి విడుదలయ్యే ఫ్లై యాష్, క్లే మరియు ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ నుండి రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను వెలికి తీసే అంశంపై పరిశోధనలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు.. ఇకముందు సింగరేణి సంస్థ కేవలం బొగ్గు తవ్వకానికే పరిమితం కాకుండా కీలక ఖనిజాల అన్వేషణ మరియు ఉత్పత్తి రంగాల్లో కూడా అడుగు పెట్టనుందని తెలియజేశారు. సంస్థ తన వ్యాపార విస్తరణ కార్యక్రమంలో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నప్పటికీ కీలక ఖనిజాల విషయంలో దేశీయ స్వయంసమృద్ధికి ఇది ఉడతాభక్తిని దోహదపదుతుందని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సదస్సులో ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ బి.ఎస్.మూర్తి, సింగరేణి ఈడీ కోల్ మూమెంట్, జీ.ఎం కోఆర్డినేషన్ ఎస్. డి.ఎం.సుభాని, క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ చైతన్యమొయి గంగూలీ, మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ హామిల్టన్, సింగరేణి జీ.ఎం లు మనోహర్, నారాయణరావు, మిథానీ, న్యూక్లియర్ ఫ్యూయల్ కార్పోరేషన్, వేదంతా తదితర కంపెనీల అధికారులు, ఐ.ఐ.టి సంస్థల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

---

# దుద్దిళ్ల కుటుంబాన్ని విమర్శిస్తే సహించేది

**- కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ**

ముత్తారం, ప్రభాతవార్త:



మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ దుద్దిళ్ల కుటుంబాన్ని విమర్శిస్తే సహించేది లేదని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ హెచ్చరించారు. ముత్తారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. శ్రీపాద రావు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే నియోజక వర్గంలోని అన్ని గ్రామాలకు కరెంట్ సౌకర్యం కల్పించారని, అంతేగాకుండా గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయించారని అన్నారు. నియోజక వర్గంలోనే పేదలకు ప్రభుత్వ భూములను పంపిణీ చేశారని, చదువుకున్న నిరుద్యోగులందరికో ఉద్యోగాలు కల్పించారని అన్నారు. ఆయన తనయుడు మంత్రి శ్రీధర్‌బాబు తండ్రి మార్గంలోనే పయనిస్తూ మంథని నియోజక వర్గ ప్రజలకు అండగా ఉంటూ ఎనలేని సేవలు అందిస్తున్నారని అన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి మంథని నియోజక వర్గానికి 2టిఎంసి నీటిని అందించి సాగు, తాగునీటి అవసరాలను తీర్చారని అన్నారు. అంతేగాకుండా రాష్ట్రంలో ఏ ప్రాంతంలో లేని విధంగా మంథని నియోజక వర్గంలో అనేక విద్యా సంస్థలను ఇక్కడ నెలకొల్పిన ఘనత మంత్రి శ్రీధర్‌బాబుకే చెందుతుందని అన్నారు. పుట్ట మధూకర్‌ను ఎంపిటిసి, ఎంపిపి, జడ్పిటిసిగా చేసిందే దుద్దిళ్ల కుటుంబమని అన్నారు. ఇప్పుడు స్థాయిని విమర్శించడం సిగ్గు చేటని అన్నారు. మరోసారి దుద్దిళ్ల కుటుంబంపై విమర్శలు, అనవసరపు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లంకుమారస్వామి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎడవేన సంపత్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, గ్రామ శాఖ అధ్యక్షుడు అనుము సమ్మయ్య, నాయకులు మోహన్ రెడ్డి, లక్కం ప్రభాకర్, తాటిపాముల శంకర్, రాజు, తిరుపతి, గుడిపెనక ప్రసాద్ తదితరులున్నారు.

---

## ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల అధ్యాపక బృందం 2025 -26 అడ్మిషన్లపై ప్రచారం

జూలపల్లి,ప్రభాతవార్త:



ఎస్ ఆర్ ఆర్ కళాశాల అధ్యాపక బృందం వచ్చే సంవత్సరం అడ్మిషన్లకై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా కళాశాల అధ్యాపక బృందం పెద్దాపూర్ ప్రభుత్వ మోడల్ జూనియర్ కళాశాలను సందర్శించి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు కళాశాలలోని వసతుల గురించి,కళాశాల అధ్యాపక బృందం యొక్క సమర్థత గురించి, కళాశాలలో గల వివిధ లాబరేటరీ ల గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా కళాశాల అధ్యాపక బృందం జూలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల, చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించి 2025 26 సంవత్సరానికి గాను ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో విద్యార్థులు చేరాలని కోరారు.అదేవిధంగా కళాశాల మరొక అధ్యాపక బృందం పియం శ్రీ టి జి ఎం ఎస్ జూనియర్ కళాశాల శంకరపల్లి గవర్నమెంట్ జూనియర్ కళాశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాల కరీంనగర్ లను సందర్శించి ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థులను కళాశాలలో చేరవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందాన్ని ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.రామకృష్ణ ,వైస్ ప్రిన్సిపల్ పి.నితిన్,రాజయ్య ,టీజీసీజీ టి ఏ స్టేట్ జనరల్ సెక్రటరీ సురేందర్ రెడ్డి, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి.ఎలిజబెత్ రాణి, డాక్టర్ రాజేశం,డాక్టర్ శ్రీనివాస్,కే. శ్రీనివాస్,విక్టోరియా రాణి,ప్రభాకర్, సోమ్ నరసయ్య,శ్యామల చంద్ర , కల్పన,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట్ల రామకృష్ణ ఆదేశానుసారం జిల్లా పరిధిలోని వివిధ జూనియర్ కళాశాలలో, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో, కేజీబీవీలను సందర్శించి విద్యార్థులను కళాశాల లో చేర్పాలని సంకల్పంతో ఈ అడ్మిషన్ కంపెనింగ్ నిర్వహించారు.

---

### బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం

ఇల్లంతకుంట ,ప్రభాతవార్త:

పట్టభద్రుల,ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన చిన్న మైల్ అంజిరెడ్డి, ములక కొమురయ్యల గెలుపు బిజెపి కార్యకర్తలు ప్రచారం కొనసాగించారు .మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను,ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ ,నాయకులు బాలరెడ్డి , బత్తిని సాయన్న, అమ్ముల అశోక్, దేశెట్టి శ్రీనివాస్, శ్రీనివాస్,యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, కమలాకర్ రావు పాల్గొన్నారు.

---



# మంథని వార్త

## ఎక్లాస్పూర్ గ్రామపంచాయతీని పరిశీలించిన డిఎల్పిఓ

మంథనిరూరల్ ప్రభాతవార్త:



మంథని మండలంలోని ఎగ్లాస్పూర్ గ్రామపంచాయతీని శుక్రవారం మంథని డిఎల్పిఓ సతీష్ కుమార్ పరిశీలించారు. గ్రామపంచాయతీ రికార్డులను పారిశుధ్య పనులను పరిశీలించి గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణ పనులు చేయరాదు అని హెచ్చరించడం జరిగింది. గ్రామములో జరుగుచున్న శానిటేషన్ పనులను ఎస్ డబ్ల్యూఎం షెడ్ నిర్వహణ ను పరిశీలించి సెగ్రేగేషన్ షెడ్ లో కంపోస్టు ఎరువు తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి,కీ సిబ్బందికి తగు సూచనలు జరిచేసినారు. 100 శాతం ఇంటి పన్ను వసూలు చేసి జమ చేయవలసిందిగా ఆదేశించినారు. గ్రామపంచాయతీ నర్సరీని సందర్శించి వాటరింగ్ సక్రమంగా చేయాలని ఆదేశించారు. గురువారం జరిగిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశం లో జరిచేసిన ఆదేశాములను తుచ తప్పకుండ పాటించవలసినదిగా ఎల్ఆర్ఎస్ పథకంలో నమోదు చేసుకున్న దరఖాస్తు దారులను ఫోన్ ద్వారా సంప్రదించి ఫీజ్ చెల్లించి రెగ్యులర్ చేయించవలసింది గా ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

## 23 నాడు గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష

మంథనిరూరల్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న గురుకులాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఈ నెల 23 ఆదివారం నిర్వహించబడుతుందని మంథని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు) ప్రిన్సిపాల్ శ్రీనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి గురుకుల ఐదో తరగతికి ప్రవేశ పరీక్ష, 6, 7, 8, 9 తరగతులకు మిగిలిన సీట్లకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా తమ హాల్ టికెట్, ఆధార్ కార్డ్, బ్లూ, లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ వెంట తెచ్చుకోవాలని ఆయన సూచించారు. పరీక్ష సమయం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని, పరీక్ష కేంద్రానికి ఉదయం 9:30 లోపు చేరుకోవాలని ఆయన సూచించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి

మంథని ప్రభాతవార్త:



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మంథని కోర్టులో ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి వి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని న్యాయవాదులకు ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి కోరారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కెవిఎల్ఎన్ హరిబాబు, ఉపాధ్యక్షులు కే రఘోత్తం రెడ్డి, న్యాయవాదులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పెండ్రు రమ సురేష్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో గాయత్రి బ్యాంకు ప్రారంభం

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రంలో గాయత్రి బ్యాంకు 57 వ శాఖను చైర్మన్ ముత్యాల లక్ష్మణ్ రెడ్డి ప్రారంభించారు. బ్యాంకులోని వివిధ విభాగాలను ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీనివాస్, డైరెక్టర్లు, ఇతరులు ప్రారంభించారు. అనంతరం గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ప్రారంభించిన బ్యాంకు 25 సంవత్సరాలలో ఖాతాదారులు, బ్యాంకు నిరంతర కృషితో 57 బ్రాంచులను ప్రారంభించామని తెలంగాణ రాష్ట్రం లోనే మొదటి స్థానానికి గాయత్రి బ్యాంకు చేరుకుందని మల్టి స్టేట్ బ్యాంకుగా మూడు వేల కోట్లతో వ్యాపారాన్ని సాధించి తెలంగాణలో కోపరేటివ్ బ్యాంకులలో అతి పెద్ద బ్యాంకుగా అవతరించి అగ్ర గామిగా నిలిచిందని అన్నారు. ముఖ్య కార్యనిర్వహణ అధికారి వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ సహకార వ్యవస్థలో కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా సేవలందిస్తూ 17 వందల కోట్ల డిపాజిట్లు, 13 వందల కోట్లు రుణాల ను కలిగి 56 బ్రాంచిలతో 7 లక్షల అరవై రెండు వేల ఖాతాదారులను కలిగి ఉండి అన్ని విధాలుగా అభివృద్ధి సాధించామని అన్నారు. బ్యాంకు ఉదయం 10 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు పని చేస్తుందని డిజిటల్ సేవలు సైతం అందిస్తున్నామని ఖాతాదారులకు లక్ష రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 9 బ్రాంచిలు ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని 66 బ్రాంచ్ లకు చేరుకుంటామని అన్నారు ఖాడారులకు అవసరమైన పోటో , జిరాక్స్ బ్యాంకు యందు ఉచితంగా అందిస్తున్నామని గాయత్రి బ్యాంకు ను గొల్లపల్లి వాసులు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఏజిఎం బింగి తిరుపతి, బ్రాంచ్ హెడ్ నేరేళ్ల మునిందర్, బ్యాంకు పాలక వర్గ సభ్యులు ఎమ్. సౌజన్య, ఎ. రాజిరెడ్డి, ఎ.సత్యం, వై. అశోక్, కె. శ్రీనాథ్, బి. విజయ్, జి.గంగాధర్, వి. మాధవి, ఆర్. సతీష్, ఎస్. రవి కుమార్, మరియు ఇతర సభ్యులు, బ్యాంకు సిబ్బంది పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆసక్తితో చదవాలి

**పుస్తకావిష్కరణలో ఎంఇఓ పోతు ప్రభాకర్**

ధర్మారం ప్రభాతవార్త:

ధర్మారం మండలం ధర్మపురి విద్యార్థులు ఆసక్తితో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ధర్మారం మండల విద్యాధికారి ప్రభాకర్ అన్నారు. మాతృభాష దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సింహులపల్లిలో విద్యార్థులు రాసిన "పల్లెటూరి పిల్లగాండ్లు" పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని దానికి అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా చదవాలని, పదవ తరగతి విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి మార్కులు పొందాలని సూచించారు. విద్యార్థులు ఏ విషయాన్నైనా అసక్తితో నేర్చుకుంటే ఉత్తమ ఫలితాలు పొందవచ్చని అందుకు నిదర్శనమే నర్సింహుల పల్లె బడిపిల్లలు రాసిన ఖిపల్లెటూరి పిల్లగాండ్లుఖి ఆత్మకథల పుస్తకమని అన్నారు. పాఠశాలకు చెందిన19 మంది విద్యార్థులు రాసిన ఆత్మకథలను తెలుగు ఉపాధ్యాయుడు కందుకూరి భాస్కర్ పుస్తకరూపంలో తీసుకురావడం అభినందనీయమని అన్నారు. ఈ పల్లెటూరి పిల్లగాండ్ల పుస్తకాన్ని ప్రముఖ సాహితీవేత్త, తెలుగు ఉపన్యాసకులు ఎర్రోజు వెంకటేశ్వర్లు పరిచయం



చేశారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు బొజ్జ నరేందర్, అధ్యక్షత వహించగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ రజిత మల్లేశం, తో పాటు పుస్తక సంపాదకులు కందుకూరి భాస్కర్ ఉపాధ్యాయులు రమేష్, పుష్పలత, శ్రీనివాస చక్రవర్తి, రాం చంద్రారెడ్డి, సతీష్ కుమార్, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## ముమ్మరంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి తరుపున ముమ్మరంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సాగుతోంది, కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మండలంలోని కొత్తపేట, ముంజంపల్లి , చర్లపల్లి గ్రామాలలో పట్టభద్రులె లక్ష్యంగా అభ్యర్థి తరుపున ఓటర్ ఇంటింటికి వెల్లి ప్రచారం బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు, మండల అధ్యక్షుడు రావు హనుమంతరావు, చెర్ల పల్లి గ్రామశాఖ జెల్ల శ్రీనివాస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి తన ట్రస్ట్ ఎస్, అర్ ట్రస్ట్ ద్వారా, సొంతంగా చేసిన, చేయ బోతున్న అనేక సేవ కార్యక్రమాలు గురించి కర పత్రం ద్వారా పట్ట భద్రులకు వివరించే ప్రయత్నం చేస్తూ, చేస్తున్నారని విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ, ఏక రూప దుస్తులు, ఉపకార వేతనాలు ,ప్రభుత్వ కళాశాలలో కార్యాలయాల్లో మౌలిక వసతులు, కొన్ని లక్షల విలువైన ల్యాబ్స్ సౌకర్యం వంటి తదితర సేవలు చేసిన చిన్నమైల్ అంజి రెడ్డి సేవలను గుర్తించి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టభద్రులను కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో నాయకులు ,తొంటి శ్రీనివాస్ ,ముల్కాల రవికిరణ్, బండి రవి, దండిగం రవి, అగండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చూడాలి

**-ఎస్సారెస్పీ అధికారులకు సూచించిన ఎమ్మెల్యే**

ప్రభాత వార్త ఎలిగేడు:



ఎస్సారెస్పీ నీటిని చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా ఎస్సారెస్పీ అధికారులు చర్యలు తీసుకోవాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు శుక్రవారం డి 86 కెనాల్ ద్వారా 10 ఎల్ ఉపకాల్వల ద్వారా చివరి భూముల వరకు నీరు అందడం లేదని దూళికట్ట రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఉపకాల్వలను పరిశీలించి ఎస్సారెస్పీ అధికారుల తో మాట్లాడి చివరి భూముల వరకు ఎస్ ఆర్ ఎస్ పి నీరు అందించి రైతులకు ఇబ్బందులు కాకుండా చూడాలని సూచించారు వీరి వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి ఎలిగేడు సింగిల్ విండో డైరెక్టర్ తుంటి మధుకర్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సంతోష్ రావు దులికట్ట మాజీ సర్పంచి భూసారపు పరుశరాములు గౌడ్ బుచ్చయ్య సమ్మయ్య అశోకులతోపాటు చీమల పేట దూళికట్ట రైతులు ఉన్నారు

## మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిగా రాధ

గూడూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీ మహిళా విభాగం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలిగా నూనావత్ రాధ మరోమారు ఎన్నికయ్యారు. గూడూరు మండలంలోని రాములుతండాకు చెందిన రాధ వరసగా రెండవ సారి ఈ పదవికి ఎన్నికయ్యారు. నూనావత్ రాధ కాంగ్రెస్‌పార్టీలో గత అనేక సంవత్సరాలుగా చురుకైన నాయకురాలిగా కొనసాగుతున్నారు. గతంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పార్టీలో పలు పదువుల్లో కొనసాగారు.

## అగ్రవర్ణాలకు, అణగారిన వర్గాలకు జరుగుతున్న పోరాటంగా ఎన్నికలను గుర్తించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం నియోజకవర్గంలోని పట్టభద్రులందరూ ఏకం కావాలని, అగ్రవర్ణాలకు, అణగారిన వర్గాలకు జరుగుతున్న పోరాటంగా ఎన్నికలను గుర్తించాలని మద్దెల దినేష్ అన్నారు. పట్టభద్రుల ఎన్నికలలో నిరుద్యోగుల కొరకు పోరాడేవారిని, వారి సమస్యలపై ప్రశ్నించే వారిని గెలిపిద్దామని పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఓటర్లతో 33వ డివిజన్‌లో శుక్రవారం ఆయన సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. విద్యా వ్యాపార రంగాలలో కోట్ల రూపాయల దండుకున్న దళారులు ఓట్ల కోసం తిరుగుతున్నారని, పట్టభద్రులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. అపారమైన విద్యావేత్తను, జ్ఞానిగా పేరన్న వారిని మాత్రమే గెలిపించాలని వారు స్పష్టం చేశారు. విద్యను వ్యాపారం చేసే వారు ఎమ్మెల్సీగా గెలిస్తే చదువుకునే పరిస్థితులు ఇక ఉండవని అన్నారు. విద్యావ్యవస్థను బలోపేతం చేసేవారిని, నిరుద్యోగులకు వివిధ ఉద్యోగాలకు ఉచిత కోచింగ్ సెంటర్లను, జాబ్ మేళాలను ఏర్పాటు చేయాలన్నారు. పట్టభద్రుక్కులెన ప్రైవేట్ ఉద్యోగుల ప్రాథమిక అవసర్కులెన కనీసం వేతనం, ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించే వారిని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నీతికి నిజాయితీకి కట్టు బడి ఉండే వారికే ఓటు వేయాలని, ప్రతి ఒక్కరు ఓటు ఉన్న వారు 27న ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఎం.శ్రీనివాస్, కె.రమేష్ కుమార్, పి.సుజాత శ్రీనివాస్, ఎం.మోనిక, కె.రజిని, రవి కుమార్, ప్రసున్న కుమారి, అకాష్, అనూష, అభిలాష్, ప్రేమ లత, సౌజన్య, ఎస్. మోనిక తదితరులున్నారు.

## యంత్రాలను పూర్తి గంటలు వినియోగిస్తూ రక్షణతో ఉత్పత్తి సాధించాలి

**-సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



యంత్రాలను పూర్తి గంటలు వినియోగిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా ఉత్పత్తి ఉత్పాదకతపై జిఎం బి.వెంకటయ్య ముఖ్య అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓసిపి 3, వకీలుపల్లి గని ఉత్పత్తికి సంబంధించిన విషయాలపై యంత్రాల పని తీరు, విడి బాగాలు, పని స్థలాలు తదితర విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలు సాధించడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని, అందుకు తగ్గ ప్రణాళికలు సిద్ధం చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎస్ఓటు జిఎం ఎం.రాముడు, ఏరియా ఇంజనీర్ నరసింహారావ్, వకీల్‌పల్లి గని ప్రాజెక్టు అధికారి ఎ.నెహ్రూ, ఓసిపి 3 ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం (ఐఇ) మురళీకృష్ణ, డిజిఎం (పర్సనల్), అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం వర్క్ షాప్ ఎర్రన్న, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయి, గ్రూప్ ఇంజినీర్ చంద్రశేఖర్, డిజిఎం స్టోర్స్ సుజన్ మెహ్రా, ఓసిపి 3 నర్సింగ రావ్, సర్వే అధికారి ఎస్ఇ పవర్ సిస్టమ్ నర్సింహులు, బేస్ వర్క్ షాప్ ఇన్‌చార్జ జనార్ధన్, వకీల్ పల్లి గని మేనేజర్ రవికిరణ్ తదితరులున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**-రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**
**-జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:






పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను, పోలీస్ కమిషనర్లను, ఎస్పీలను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లాల కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారుఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా పెట్టాలని ఆయన సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలనుఆయా జిల్లాల్లో పకడ్బందీగా అమలు చేయాలని, డబ్బు, మద్యం, ఇతర ఆభరణాలు పరికరాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని, క్షేత్రస్థాయి నుంచి వచ్చే సమాచారంతో ఎప్పటికప్పుడు దాడుల నిర్వహిస్తూ వీటిని నిరోధించాలని అధికారులకు తెలిపారు. టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగే ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన మేర సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని, పోలింగ్ కేంద్రాలకు సంబంధిత అధికారులు వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు తనిఖీ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, అక్కడ సీసీ కెమెరాలు. వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన మేర పోలింగ్ సామాగ్రి, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పోస్టల్ బాక్స్ అదేవిధంగా చూడాలని, వీటి తరలింపుకు అవసరమైన వాహనాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు అందించాలని ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 7.30 మాక్ పోలింగ్ నిర్వహించాలని, సరిగా 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని , ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రాలకు తీసుకొని రావాలని, పోలీస్ భద్రతతో బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జగిత్యాల ఐడిఓసి కార్యాలయం నుండి కలెక్టర్ బి.సత్య ప్రసాద్,ఎస్పి అశోక్ కుమార్,కోరుట్ల మెట్ పెల్లి ఆర్డీవోలు జివాకర్ రెడ్డి ,శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ఇంటర్, పది పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

జిల్లాలో ఇంటర్మీడియట్ మరియు పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్, పదో తరగతి పరీక్షల నిర్వహణ పై శుక్రవారం సంబంధిత అధికారులతో సమకృత కార్యాలయంలో సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వము నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం నిర్వహించుటకు కట్టుదిటమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో మార్చి 5,2025 నుంచి మార్చి 25, 2025 వరకు ఇంటర్, మార్చి ,21 నుండి 04 ఏప్రిల్ 2025 వరకు పదోతరగతి పరీక్షలు నిర్వహిస్తామని, తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లాలో ఇంటర్ పరీక్షలు ఉ. 9.00 నుండి మ.12.00 వరకు పరీక్షలు జరుగుతాయని, ఇంటర్ మొదటి సం.5065, ద్వితీయ సం.4245 మొత్తం 9310 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. 16 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . ఈ సంవత్సరం మొదటి ప్రతి సెంటర్ లో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు, సెంటర్ అడ్రస్ రూట్ మ్యాప్ వివరాలు తెలిపే విధంగా హాల్ టికెట్ పై క్యూ ఆర్ కోడ్ ముద్రించడం జరుగుతున్నదని అధికారులు తెలిపారు.పదోతరగతి లో 3051 బాలురు, 3717 బాలికలు మొత్తం 6768 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు వీటి నిర్వహణకు 36 పరీక్షా కేంద్రాలను, ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరెంట్ ఒక డిపార్ట్మెంటల్ ఆఫీసర్ స్టేట్ లెవెల్ అబ్జర్వర్ ఫ్లయింగ్ వర్డ్ సిట్టింగ్ స్క్వేర్ లను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం పరీక్షల నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పరీక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన మౌలిక వసతులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్ష ప్రశ్నపత్రాలను నిల్వ జేయుటకు పోలీస్ స్టేషనలో తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రశ్నపత్రాలకు పోలిసు బందొబస్తు కల్పించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద తప్పనిసరిగా నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలోని రెవెన్యూ శాఖ పరీక్షా కేంద్రాలకు ప్లైయింగ్



స్క్వాడ్ లను ఏర్పాటు చేసి పరీక్ష జరుగుతున్న తీరు పై నిఘా ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల వద్ద మంచి నీరు,ఫ్యాన్లు, లైట్లు సరిఅయిన విదంగా వుండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష నిర్వహణ అనంతరం సమాధాన పత్రాలను సరిగా సీల్ చేసి పోస్టల్ ద్వారా తరలించే ప్రక్రియ పకడ్బందిగా చెపట్టాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సరైన సమయంలో చేరుకునే విధంగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓలు రాజేశ్వర్, రాధాబాయి,జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శ్రీనివాస్, డి.ఎం.హెచ్.ఓ డా.రజిత సంబంధిత అధికారులు, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు ఖాయం

**- రానున్న రోజుల్లో తెలంగాణాలో సైతం అధికారంలోకి వస్తాం**
**- కేంద్ర హోంశాఖా సహాయ మంత్రి బండి సంజయ్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు ఖాయమని కేంద్ర హోంశాఖా సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇప్పటికే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్వేలన్నీ బిజెపి బలపర్చిన అభ్యర్థుల విజయాన్ని స్పష్టం చేశాయని, మూడు ఎమ్మెల్సీ స్థానాలను బిజెపి కైవసం చేసుకుంటుందని జోష్యం చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందనగార్డెన్‌లో బిజెపి పబ్లిక్ ప్రభారీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా కేంద్ర హోంశాఖా సహాయ మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, కాశిపేట లింగయ్య, టీచర్, గ్రాడ్యుయేట్ అభ్యర్థులు మల్క కొమరయ్య, చిన్నమైల్ అంజిరెడ్డి పలువురు స్థానిక నాయకులున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలు, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం బీజేపీ తీసుకుంటున్న చొరవలను వివరించారు. పట్టుదల, కృషితో విద్యా రంగ అభివృద్ధికి పాటుపడే బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా గెలిపించే బాధ్యతను తీసుకుంటామని సంజయ్ పునరుద్ఘాటించారు. నక్సలైట్ల తూటాలకు ఎదురొడ్డి పోరాడిన చరిత్ర బీజేపీ నాయకులకే ఉందని, పెద్దపల్లి జిల్లాలోనూ గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, దుగ్యాల ప్రదీప్ రావు, కాశీపేట లింగయ్య, కోమల అంజనేయులు వంటి నేతలను చంపాలని నక్సలైట్లు పెద్దపెద్ద పోస్టర్లు సైతం అంటించారని గుర్తు చేశారు. అయినా భయపడకుండా నక్సలైట్లకు ఎదురొడ్డి పోరాడి కాషాయ జెండాను రెపరెపలాడిరచిన చరిత్రమదని చెప్పుకోవడానికి గర్వంగా ఉందన్నారు. రిజర్వేషన్ల పేరుతో ముస్లింలను బిసి జాబితాలో చేర్చడాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. మనకు గోత్రం, జన్మ నామం, జన్మ నక్షత్రం ఉంటుందని, మన సంప్రదాయాలు వేరని, అలాంటి సందర్భంలో హిందువుల జాబితాలో ముస్లింలను ఎలా కలుపుతారని ప్రశ్నించారు. ఒకవైపు బీసీ జనాభాను తగ్గించి చూపుతున్నారని, ఇంకోవైపు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి అందులో 10శాతం ముస్లింలకు కేటాయించడం కాంగ్రెస్ పార్టీ కుటిల నీతికి నిదర్శనమన్నారు. బీసీలకు ద్రోహం చేస్తుంటే ఎట్లా ఊరుకుంటామని, బీసీ జాబితాలో ముస్లింలను కలిపి బిల్లు పంపితే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కాగా, పబ్లిక్ ప్రభారీ కార్యక్రమానికి జిల్లాలోని కాషాయశ్రేణులు భారీగా తరలివచ్చారు. దీంతో నందనా గార్డెన్ కిక్కిరిసిపోయింది. సమావేశానంతరం గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ఆహ్వానం మేరకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పెద్దపల్లిలోని ఆయన నివాసానికి వెళ్లారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, బీజేపీ టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులతోపాటు స్థానిక నాయకులతో కలిసి బండి సంజయ్ భోజనం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలారపు పర్వతాలు, గొట్టిముక్కల సురేష్ రెడ్డి, కందుల సంధ్యారాణి, దళితమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, జంగ చక్రధర్ రెడ్డి, బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, సిలివేరి ఓదెలు, పర్స సమ్మయ్య, రామగిరి అఖిల్, క్రాంతి కుమార్, గనవోయిన రాజేందర్, తూడి రవీందర్, సందీప్, రంజిత్ రెడ్డి, నారాయనస్వామి, కదారి అశోక్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**-ఆపరేషన్ కగార్ పేర ఆదివాసీయులను పొట్టన పెట్టుకుంటున్న కేంద్రం**
**-అరుణోదయ సంస్కృతిక సారధి నాయకురాలు విమలక్క**

గోదావరిఖని, ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నాయని అరుణోదయ సంస్కృతిక సారధి నాయకురాలు విమలక్క అన్నారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్మిక చట్టాలను మారుస్తూ, కార్పొరేట్ కంపెనీల ముందు కార్మికులను కట్టుబానిసలు చేస్తున్నారని, దేశానికి వెలుగులు అందిస్తున్న సింగరేణి, ఎన్టీపీసీ కార్మికుల జీవితాల్లో పాలక ప్రభుత్వాలు చీకటిని నింపుతున్నాయని అన్నారు. అంతేగాకుండా ఆపరేషన్ కగార్ పేరుతో దండకారణ్యంలో అకారణం ఆదివాసీయులను కేంద్ర ప్రభుత్వం పొట్టన పెట్టుకుంటుందని అన్నారు. బహుళజాతికి జాతి ఖనిజ సంపదను కట్టపెట్టడంలో భాగంగానే ఆపరేషన్ కగార్ పేరిట ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ఆదివాసి బిడ్డలు లేకుంటే అడవి ఏమాత్రం మిగిలేది కాదని అన్నారు. దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోరుకునే నిజమైన దేశభక్తులు విప్లవకారులు మాత్రమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు అన్ని వర్గాల ప్రజలు అదివాసియులకు అండగా నిలబడాలని కోరారు. ఈ నెల 23న గోదావరిఖనిలో అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఎఐఎఫ్‌టియు) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశం జరుగనుందని, సమావేశంలో పెద్దఎత్తున రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొననున్నారని, సమావేశంను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

